


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 06-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 281 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పిచ్చివేషాలొద్దు ... నాకు కులపిచ్చి ఉంటే

# మీకు మద్దతు ఇచ్చేవాడినా?

- టీడీపీ ఎమ్మెల్యేలంటే పైనుంచి దిగివచ్చారా?
- ప్రజా సేవకే అందరం అంకితం కావాల్సిందే
- టీడీపీకి పవన్ వార్నింగ్
- నా ఆవేదన, ఆవేశం అన్యాయం మీదనే
- అన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చా
- పోతే ప్రాణాలే కదా.. ధైర్యంగా అడుగేశా
- జనసేనలో పలువురి నేతలు ఆగమనం

పోర్టు కళావాహిని స్టేడియంలో బహిరంగ సభ






విశాఖపట్నం: తెలుగుదేశం పార్టీ నేతలపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి తీవ్ర హెచ్చరికలు చేశారు. టీడీపీ ఎమ్మెల్యేలంటే ఏమైనా పైనుంచి దిగివచ్చారా? వాళ్లకు మేమేమైనా బానిసలమా? అని నిలదీశారు. విశాఖపట్నంలోని కళా వాణి పోర్టు స్టేడియంలో జరిగిన సభలో పవన్ కళ్యాణ్ సమక్షంలో పలువురు నాయకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రజాసేవ కోసం వచ్చిన వారందరూ రాజ్యాంగ పరిధికి లోబడి ఉండాలన్నారు.

### పిచ్చి వేషాలొద్దంటూ హెచ్చరిక

ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కొడుకు, ఎమ్మెల్యే అల్లుడు ఎవరైనా సరే రాజ్యాంగ పరిధికి లోబడే ఉండాలని స్పష్టం చేశారు. ఇష్టం వచ్చినట్లు దోపిడీ చేస్తామంటే.. చేతులు కట్టుకుని కూర్చోబోమని, పిచ్చి పిచ్చి వేషాలు వేయొద్దని పవన్ కళ్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు.

అన్ని వదిలేసి వచ్చా.. అన్ని వదులుకుని రాజకీయాల్లోకి వచ్చానని, పోతే ప్రాణాలే పోతాయని ధైర్యంగా అడుగువేశానని పవన్ అన్నారు. రాజకీయ తరువాయి 7లో..



### ఉత్తర నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా : బొగ్గు శ్రీను

**సుమారు 2000 మంది జనసైన్యంతో పవన్ చేతులమీదుగా పార్టీలో చేరిక**

జన సేవ చేసేందుకే జనసేనలోకి చేరుతున్నట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభిమాని బొగ్గు శ్రీను పేర్కొన్నారు. ప్రజా సేవే పరమార్థంగా భావించే పవన్ రాజకీయాలలో సరైన నాయకుడని ఆయన అన్నారు. ఉత్తర నియోజకవర్గం రూపరేఖలు మార్చేందుకు, ప్రజలకు మరింత సేవ చేసేందుకే తాను జనసేన అధినేత పవన్ కల్యాణ్ తరువాయి 7లో..

## కేంద్ర సాయం లేకున్నా

# ఏపీ అభివృద్ధి ఆగదు

- ప్రతీ పేదవాడికి పక్కా ఇల్లు
- భాజపాది నమ్మక ద్రోహం
- సామూహిక గృహ ప్రవేశాల ప్రారంభంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పవన్, జగన్‌లపైనా విమర్శలు



అమరావతి: కేంద్రం సహకారం అందించినా.. అందించకపోయినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మాత్రం ఆగదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అభివృద్ధికి సహకారం అందిస్తారని పొత్తుపెట్టుకుంటే భాజాపా నమ్మక ద్రోహం చేసిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాట్లడని వ్యక్తులు తనపై విమర్శలు చేసేందుకు మాత్రం ముందుకు వస్తున్నారని జగన్, పవన్ కల్యాణ్‌లను ఉద్దేశించి విమర్శించారు.

విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియం నుంచి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేయించిన ముఖ్యమంత్రి.. ప్రతి పేదవాడికీ పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఫైబర్ నెట్ సాయంతో ప్రసంగ వేదిక వద్ద నుంచే విశాఖ, అనంతపురం జిల్లాల్లో లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఒకే మారు 3 లక్షల ఇళ్లను నిర్మించి గృహప్రవేశం చేసిన తరువాయి 2లో..




## ఏపీ విభజన, హామీల అమలుపై పవన్ ఎందుకు ప్రశ్నించడంలేదు?

**ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు**



అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకట్రావు బహిరంగ లేఖ రాశారు. సుప్రీం కోర్టులో కేంద్రం అఫిడవిట్, కాపు రిజర్వేషన్ బిల్లుపై... పవన్ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన ఆ లేఖలో ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇచ్చిన... రూ.150 కోట్లు కేంద్రం వెనక్కి తీసుకుంటే ఎందుకు అడగటం లేదని నిలదీశారు. విశాఖ రైల్వే జోన్, గిరిజన వర్సిటీపై పవన్ ఎందుకు స్పందించడం లేదన్నారు? రైల్వే జోన్ కోసం టీడీపీ ఎంపీలు విశాఖలో దీక్ష చేస్తే... సంఘీభావం తెలపకుండా విమర్శలు చేస్తారా? అంటూ కళా వెంకట్రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. పవన్‌కు ఉత్తరాంధ్రలో అభివృద్ధి కనిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు.

## నాపై దాడికి చంద్రబాబే కారణం

**బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ**



అమరావతి: తనపై దాడి జరగడానికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం అంతా చంద్రబాబు నాయకత్వంలోనే జరిగిందని ఏపీ బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని తరువాయి 2లో..



# పేద వృద్దులు వితంతువులకు పెన్షన్ అందజేసిన పాశర్ల



సింహాచలం : 72 వ వార్డు కాపుదిబ్బ జీవీఎంసీ ఆఫీసులో మానవవనరులశాఖమంత్రి శ్రీ గంటా శ్రీనివసరావు మరియు ఎం ఎల్ ఏ బండారు సత్యనారాయణ మూర్తి గారు కొత్తగా శాంక్షన్ చేసిన 62 మంది పేద వృద్ధులు మరియు వితంతువులకు పెన్షను టిడిపి విశాఖ జిల్లా అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ లబ్ది దారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి 72 వ వార్డు అధ్యక్షుడు పిసిని వరహ నరసింహం జన్మ భూమి కమిటీ సభ్యులు మేకా కాసు గోపాల్ ,లొడగల లక్ష్మి నరావాల అప్పారావు టిడిపి నాయకులు లంక సత్తిబాబు, లండ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలు, ప్లాన్ ప్రకారం డ్రెయిన్, ఫుట్‌పాత్ నిర్మించండి

- కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : జివియంసి 17వ వార్డు పెదవాల్తేర్ ఇందిరానగర్, ఆదర్శనగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు నిబంధనలు, ప్లాన్ ప్రకారం డ్రెయిన్, ఫుట్‌పాత్‌లను నిర్మించాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం ఉదయం పెదవాల్తేర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులు చేసిన ఫిర్యాదు, విజ్ఞప్తి మేరకు రహదారి వెడల్పు 24 మీటర్లు/ 80 అడుగులు ఉండేటట్లు టేపుతో కొలచి పరిశీలించారు. డ్రెయిన్, ఫుట్‌పాత్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. స్థానికుడు సత్యం ఫిర్యాదు మేరకు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాలని కోరగా సాధ్యపడదని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలు పైగా గ్రీన్‌బెల్టు స్థలాన్ని ఆక్రమించినందున, వారికి నోటీసులు జారీచేసి సమస్య పరిష్కారమైతే గ్రీన్‌బెల్టుకు అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. డ్రెయిన్/ ఫుట్‌పాత్‌ల పని ప్రారమభిస్తారని తెలిపారు. నిబంధనలు, ప్లాన్ ప్రకారం నిర్వహించాలని జోనల్ కమిషనర్ పి.నల్లనయ్యను, ఇ.ఇ వెంకటి, ఏసిపి నాయుడును ఆదేశించారు. దాంతో స్థానికులు, సత్యం సంతృప్తి వ్యక్తం చేశారు.

## జిఎస్‌టి పై వ్యాసరచన పోటీలో గీతం విద్యార్ధిని ప్రతిభ



సాగర్‌నగర్ : వస్తు సేవల పన్ను పై ఇటీవల నగరంలోని కళాశాలల విద్యార్థులకు కేంద్ర పన్నుల శాఖ నిర్వహించిన 'ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా త్రూ జిఎస్‌టి'' వ్యాసరచన పోటీలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థిని శీతల్ పట్నాయక్ ప్రతిభ కనబరిచి తృతియ స్థానంలో నిలిచింది.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రధమ సంవత్సరం అభ్యసిస్తున్న శీతల్ పట్నాయిక్ పోటీలలో ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని అందుకుంది. విద్యార్థిని ప్రతిభను ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ గురువారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

## ఆసక్తి గల వారికి నర్సింగ్, మోటారు మెకానిక్‌లో శిక్షణ

కొయ్యూరు : త్వరలో తమశాఖ ఆధ్వర్యంలో విజయనగరంలో ఆసక్తి గల నిరుద్యోగ యువతకు నర్సింగ్, మోటారు మెకానిక్ కోర్సులపై శిక్షణ నిచ్చే కార్యక్రమం నిర్వహించనున్నట్లు కొయ్యూరు ఎస్సై రుక్మంధరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన ఆసక్తి గల నిరుద్యోగులు తమ వద్ద పేర్లను నమోదు చేయించుకొని బయోడేటాను తమకు అందించాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# జూలై నెలాఖరునాటికి ఫ్లోటింగ్ సోలార్ ఫారం పనులు పూర్తి చేయండి

విశాఖపట్నం : జివియంసి పరిధిలోని జోన్-1 కు చెందిన ముడసర్లోవ జలాశయంలో ఫ్లోటింగ్ సోలార్ ఫారం (ప్లాంట్) పనులను జూలై నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. గురువారం ముడసర్లోవ జలాశయంలో రూ.11.34 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఫ్లోటింగ్ సోలార్ ఫారం పనులను ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అయికాం పర్యవేక్షణలో హైదరాబాద్‌కు చెందిన డి.ఇ.ఎస్ ఇంజనీర్స్ సంస్థ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 ఎకరాల స్థలంలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడం వలన 2 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా నీరు నిల్వ ఉండడానికి జలాశయం పూడికతీత పనులను రూ.20 లక్షలతో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

అనంతరం పూడికతీత పనులను పర్యవేక్షించారు. తొలుత ఫ్లోటింగ్ సోలార్ ఫారం పనులు జరుగుతున్న తీరును పరిశీలించి అయికాం ప్రతినిధి సమీర్ నుండి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పర్యటనలో యస్.ఇ పల్లంరాజు, ఇ.ఇ సుధాకర్, మహేశ్, జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, ఏ.ఇ ఆనంద్, అయికాం ప్రతినిధి సమీర్, తదితరులు పాల్గొన్నారు.



## నార్త్ ఇండియన్స్‌కు అండగా ఉంటాం:

పవన్ ఏపీలోని ఉత్తర భారతీయులకు జనసేన అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. ప్రాంతాలు, జాతులు, మతాలు, కులాల కలయికే భారతదేశమని పనవ్ కళ్యాణ్ అన్నారు. విశాఖపట్నంలోని పాండురంగపురం వైట్‌హౌస్‌లో విశాఖలో స్థిరపడ్డ, నివసిస్తున్న ఉత్తర భారతీయుల సమావేశంలో పవన్ మాట్లాడారు. కొంతమంది రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం కులాల మధ్య కుమ్ములాటలు, మతాల మధ్య తగాదాలు, జాతుల మధ్య వైరాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. భారతీయతను అర్థం చేసుకున్న ఏకైక పార్టీ జనసేన అని తెలిపారు.

# విద్యార్థులలో ఏకాగ్రతకు 'ధ్యానమార్గం'

### గీతంలో యూత్ ఛేంజ్ మేకర్స్ సూచన



సాగర్‌నగర్ : ధ్యాన మార్గం అనేది వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి బక్కరూ అనుసరించ తగినదని ముఖ్యంగా విద్యార్థులలో ఏకాగ్రతకు 'ద్యానమార్గం' ఉపయోగపడగలదని 'వరల్డ్ యూత్ ఛేంజ్ మేకర్స్' అకాడమి నిపుణులు సూచించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యం ఇంజనీరింగ్ ప్రధమ సంవత్సరం విద్యార్థులలో వ్యక్తిత్వవికాసం కోసం నిర్వహించిన కార్యక్రమంలో అకాడమి నిపుణులు సునీల్, ఉమా పతి పాల్గొని ప్రసంగించారు.

లక్ష్యాలను చేరడాని కి శారీరకంగా, మానసికంగా ఎదురయ్యే వత్తిడులను ధ్యానక్రియల ద్వారా అధిగమించ వచ్చునన్నారు. వైఫల్యాల నుంచి పాఠాలను నేర్చుకుంటూ జీవితంలో ఆనందంగా ఎదగడానికి మనోస్థైర్యం అవసరమన్నారు.

యుక్త వయస్సులో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని శరీరాన్ని కాంతి వంతంగా ఉంచుకోవాలంటే దుర్వ్యసనాలకు, ఫాస్ట్ ఫుడ్‌లకు దూరంగా ఉండటం మంచిదన్నారు.

శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం సమతుల్యంగా ఉండటానికి 'యోగా' ఉపయోగ పడగలదన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ అధ్యక్షత వహించారు.

# అర్హులైన వారికి పింఛన్లు



నర్సీపట్నం : అర్హులైన వారికి పింఛన్లు అందజేస్తామని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. గురువారం ధర్మసాగరం గ్రామంలో కొత్త పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వృద్దాప్య, వితంతు, వికలాంగులు అర్హులైన వారికి పింఛన్లు అందజేస్తామన్నారు. ఎవరైనా అర్హులైన ఉండి పింఛన్లు రాకపోతే తమ దృష్టికి తీసుకురా వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత నల్లబెల్లి తాతాజీ, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కేంద్ర సాయం లేకున్నా ఏపీ అభివృద్ధి ఆగదు

ఘనత చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వచ్చే జనవరిలో మరో మూడు లక్షల ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. ప్రస్తుత లక్ష్యం కంటే అదనంగా మరో ఐదు లక్షల ఇళ్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ పూరి గుడిసెల్లో ఉండేందుకు వీల్లేదని.. అందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని స్పష్టం చేశారు. ప్రతీ వ్యక్తి సొంతింటి కలని తమ ప్రభుత్వం నెరవేరుస్తోందని చెప్పారు.

గతంలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇళ్లన్నీ మురికికూపాలుగా తయారు చేశారని సీఎం వ్యాఖ్యానించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రణాళిక అనుమతి లేకుండా మినహాయింపు ఇచ్చామన్నారు. విశాఖలో రూ.10,600 కోట్ల విలువైన ఇళ్ల స్థలాన్ని పేదలకు ఇచ్చిన ఘనత తెదేపా ప్రభుత్వానిదేనని సీఎం వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా కేంద్రంపైనా విమర్శలు గుప్పించారు. కోటి ఇళ్లు కడతామన్న కేంద్రం.. కనీసం దేశ వ్యాప్తంగా 35 లక్షల ఇళ్లను కూడా కట్టలేక పోయిందని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందన్నారు. సుప్రీం కోర్టులో అఫిడవిట్ వేసి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పటం అన్యాయమన్నారు. ప్రజలు కట్టే పన్నులతో బతుకుతున్న కేంద్రం.. ఏపీ అభివృద్ధి కోసం పైసా విదల్చటం లేదన్నారు. ఆస్తి వివాదాలు వస్తే కుటుంబ సభ్యులకు సమాన వాటాలుంటాయి కానీ ఏపీ విషయంలో అన్యాయం చేశారని సీఎం వ్యాఖ్యానించారు. పవన్, జగన్‌లు మోడీకే వత్తాసు పలుకుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని ఎద్దేవా చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నాపై చెప్పులు విసిరారని ఆరోపణలు చేస్తున్నారని.. తమ పోరాటం పార్టీలు పైనే గానీ వ్యక్తులపై కాదని స్పష్టం చేశారు.

## నాపై దాడికి చంద్రబాబే కారణం

దోచేస్తున్న టీడీపీ నేతల అవినీతిని ప్రజలకు తెలిజెప్పడం తప్పా అని ప్రశ్నించారు. ఈ మేరకు ట్విటర్లో బుధవారం సాయంత్రం ఆయన పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న అప్రజాస్వామిక చర్యలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న బీజేపీపై టీడీపీ నాయకులు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజల్లోకి వెళ్లి రాష్ట్రాభివృద్ధికి ఎవరెంత పనిచేస్తున్నారో తెలియజేస్తున్నందున భరించలేక ఇటువంటి భౌతిక దాడులు చేస్తున్నారని వాపోయారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపిగా ఇటీవల నియామకమైన ఆర్.పి. ఠాగూర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘాల రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి రాము, అధికార ప్రతినిధి ప్రసాద్, ఓంకార్, మీసాల సూర్యనారాయణ తదితరులున్నారు. పోలీసుల కష్టాలను తీర్చాలని వినతిపత్రాన్ని సమర్పించిన బిసీ సంఘాల నాయకులు, అధికారులు తదితరులు



గ్రేటర్ విశాఖ 15వ వార్డు కొత్తగా కట్టిన బిఎల్‌సి హౌసింగ్ ఓపెనింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపి వస్త్రాలు సమర్పించిన వారిలో వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, శివప్రసాద్, కోటేశ్వర రెడ్డి, గంట్యాడ శంకరరావు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు.

## కార్పొరేట్ విద్య వ్యవస్థ తీరుకి నిసరసనగా వైకాపా ర్యాలీ



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే లను కొనుక్కోవడం లో ఉన్న శ్రద్ధ పేద విద్యార్థుల అభివృద్ధి పై లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడ్డాయి.

పాఠశాలలు ప్రారంభమై దాదాపు 20 రోజులు గడుస్తున్నా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇప్పడికీ అందించకపోవడం పై నిరసనగా వైఎఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యవం లో భారీ ర్యాలీ నిర్వహించారు. గురువారం హనుమంత వాక కూడలి నుంచి చిన్నగదిలా వద్ద గల జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వరకూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ యువజన మరియు విద్యార్థి విభాగాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతారావు ఆధ్వర్యవం లో జరిగిన ఈ ర్యాలీ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంటరీ సమన్వయ కర్త ఎం.వి. వి సత్యనారాయణ, నగర అధ్యక్షులు మళ్ల విజయ ప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్రం లోని కార్పొరేట్ విద్యాసంస్థలకు చంద్రబాబు ప్రభుత్వం దాసోహం అంటోందని, దీనికి ప్రధాన కారణం అయన మంత్రి వర్గం లో ఉన్న మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ కూడా కార్పొరేట్ విద్య సంస్థల యజమాని కావడమేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 .07 కోట్ల పాఠ్య పుస్తకాల అవసరం ఉండగా కేవలం 68 లక్షలు మాత్రమే అందించారని, ఏకరూప దుస్తులు ఇవ్వకపోవడం చేస్తుంటే ప్రభూత్వానికి, విద్య శాఖకు పేద విద్యార్థుల చదువు అంటే ఎంత చిన్న చూపో అర్థమవుతోందన్నారు.

ఇప్పడికే వందలాదిగా ప్రభుత్వ పాఠశాలలు వివిధ కారణాలు చెప్పి మూసేశారని, ఇకపై ఈ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠశాల అనేదే లేకుండా చేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న కుట్ర అన్నారు.

# ట్రాఫిక్ సమస్య లేకుండా సీతమ్మధార రైతుబజార్ ప్రాంతం

- కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : జివియంసి 9 వ వార్డు సీతమ్మధార రైతుబజార్ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా రైతుబజార్ వద్ద బడ్డీలు అడ్డదిడ్డంగా ఉండడం, ద్విచక్రవాహనాలు రోడ్డుపై పార్క్ చేయడాన్ని గురువారం గమనించారు. ఈ సందర్భంగా వాహనాలు సక్రమంగా వెళ్ళడానికి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా బడ్డీలు, హొటల్స్‌ను రెగ్యులేట్ చేయాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన వాటిని ఖాళీ చేయించాలని ఏసిపి నాయుడును ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. పర్యటనలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఇ.ఇ వెంకటి, ఏసిపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కొద్ది శ్రమతో ఎంతో పరిశుభ్రత

డాక్టర్ ప్రభావతి




ఆరిలోవ: గత ఐదు రోజులుగా హిందుస్తాన్ పెట్రోలియం వారి ఆధ్వర్యంలో అరిలోవలోని స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ వారు నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా సింహాచలంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర అధిపతి డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ, కొద్దిపాటి సహనం, శ్రమ ప్రదర్శిస్తే పరిశుభ్ర పరిసరాలను అందరూ తీర్చి దిద్దుకోగలరని ఆకాంక్షించారు. అనారోగ్య సమస్యలు లేని సమాజ నిర్మాతలు ప్రతీఒక్కరు కావాలని నైపుణ్య సంస్థ ఇంచార్జ్ సి.వి.నరసింహ దాసు కోరారు. ఆసుపత్రి వాడకానికి లక్ష రోగుల చీటీలను, శుభ్రతా పరికరాలు, రసాయనాలను సమాజ సేవకుడు బి.వి.రమణ అందించారు.

# పేదలకు ఇళ్లను ఇవ్వడమే టీడీపీ ధ్యేయం



నాతవరం: అర్హులైన పేదలకు ఇళ్లను ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి అన్నారు. గురువారం పికె గూడెం గ్రామంలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా ఇళ్లను ప్రారంభించారు. అనంతరం ఇళ్లను పూర్తి చేసిన గృహ లబ్ధిదారులకు సొంత నిధులతో బట్టలను అందజేశారు.

ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల ఇళ్లు మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం ఇళ్లను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అబ్బారావు, గృహనిర్మాణశాఖాధికారులు, గ్రామనాయకులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



కంచరపాలెం: గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేష్ 37వ వార్డులో గురువారం రాంజీఎస్టేట్ గ్రామంలో ఉన్న నాల్గు లైనులు, కాలవలు, రోడ్లు, రక్షణ గోడలకు సుమారు 18 లక్షలు ప్రత్యేక నిధులు మంజూరుతో శాసనసభ సభ్యులు విష్ణు కుమార్ రాజు శంకుస్థాపన కార్యక్రమాన్ని గావించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వినతులు తీసుకొని ఇఇని వార్డులో మిగతా పనులు త్వరగా జరిగేటట్లు చూడాల్సిందిగా ఆదేశించారు.

## ఊపందుకున్న నారు పనులు

రావికమతం: మండల రైతాంగం విత్తనాల పోతలో నిమగ్నమయ్యారు. పలు గ్రామాల్లో రైతులు ఇప్పటికే ఆకుమడులు సిద్ధం చేసుకొని అవసరమైన విత్తనాలు సమకూర్చుకున్నారు. వర్షాలు కురుస్తుండటంతో ఆకుమడుల్లో నీటితో నిండి ఉంటున్నాయి. దీంతో రైతులు నీరు బయటకు పోయే వీలుగా కాలువలు తవ్వుకొన్నారు. భూమిలో పదును ఆరకపోవడంతో అదునులోనే విత్తనాలు చల్లుకునే పనిలో దిగారు. గొప్పుల పద్ధతిలో వరి ఆకుపోత పనులు చేపడుతున్నారు.

## ఉచిత వైద్య సేవలలో డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి ట్రస్టు

36వ ఉచత వైద్య శిబిరం



విశాఖపట్నం: డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇప్పటి వరకు నిర్వహించిన వైద్య శిబరాలలో వందల సంఖ్యలో ప్రజలు వైద్యసేవలు పొందుతున్నారు.వైద్య శిబిరాలలో పాల్గొంటున్నవారికి ఉచితంగా మందుల పంపిణీతో పాటు ఉచితంగా కళ్ళజోళ్ళను అందిస్తూ బడుగుజీవులకు వెలుగులు నింపుతున్నారు.డాక్టర్ ఎం.వి.వి.ఎస్ మూర్తి సేవలకు జనం నీరాజనం పడుతున్నారు.

ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం స్థానిక పెదవాల్తేరులోని 17వ వార్డు పెదజాలారిపేట సామాజిక భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా అనూహ్య స్పందన లభించింది. పెదజాలారపేటలో జరిగిన వైద్య శిభిరానికి 1000మంది స్థానిక ప్రజలు హజరయ్యారు.గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 220 మందికి దంత పరీక్షలు, 200 మందికి కంటి వైద్య పరీక్షలు, 200 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు,130 మందికి మూత్రపిండాల పరీక్షలు, 250 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఇప్పటి వరకు 36 వైద్య శిభిరాలు నిర్వహించామని తద్వారా కంటి పరీక్షలు చేయించుకున్నవారిలో 1000 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని, దంత పరీక్షలు చేయించుకున్నవారిలో 500 మందికి వివిద చికిత్సలతో పాటు కట్టుడు పళ్ళను అందించామని, స్త్రీల వ్యాధులకు సహితం అవసరమైన చికిత్సలు జరుగుతున్నాయన్నారు.

కార్యక్రమంలో స్థానిక నాయకులు పోతన రెడ్డి,జి.వరలక్ష్మీ, టి.రాజు, బి.పార్వాతి,మళ్ళ అప్పలరాజు ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, అత్తిలి శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ యూనివర్శిటీ

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏ.యూ.లో ప్రతీ నెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీ కార్యాక్రమం నేడు నిర్వహిస్తున్నట్లు డిప్యూటి రిజిస్ట్రార్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు విద్యార్థుల సందేహాలకు వర్సిటీ ఉన్నతాధికతారులు నేరుగా సమాధానాలు ఇస్తారు. విద్యార్థులు తమ సందేహాలు, సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చును.

## పెద చెరువు గట్లపై కొబ్బరిమెక్కలు నాటడం

పరవాడ: మండల కేంద్రమైన పరవాడ పెదచెరువు మరియు పైడిమాంబ బంధచెరువు గట్లపై ఎమ్ఎన్‌అర్‌జియస్‌లో భాగంగా వెయ్య కొబ్బరిమెక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పరవాడ సర్పంచ్ చుక్క రామునాయుడు ఎంపిటిసి సభ్యులు పైల శ్రీనువాసురావు ,సిరపురపు అప్పల నాయుడు పాల్గొని వాళ్ళు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండారు రామారావు, యస్.యస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ధృవీకరణ కార్డు తప్పనిసరి

యలమంచిలి రూరల్: ప్రతీ రైతు తప్పనిసరిగా కౌలు రైతు దృవీకరణ కార్డు పొందాలని వ్యవసాయాధికారి స్వప్న సూచించారు. మండలంలోని రామారాయుడుపాలెం, తురంగలపాలెం తదితర గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయశాఖ ఇచ్చే సూచనలు, ఆధునిక వ్యవసాయ పద్ధతుల వివరాలను రైతులు గ్రహిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రధానంగా మహిళా రైతులు మరింత చైతన్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేముడు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రి పిహెచ్‌డి పరీక్షల నిర్వహణ

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏ.యూ. ఆర్ట్సకశాల పరిధిలో ప్రి పిహెచ్‌డి పరీక్షలను గురువారం నిర్వహించారు. పరీక్షలను పటిష్టంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. పరీక్ష కేంద్రాలను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు గురువారం పరిశీలించారు. శుక్రవారం వీరికి వైవా నిర్వహించడం జరుగుతుందన్నారు.

# విమ్స్‌ను ప్రభుత్వమే నడపాలి

### ఉత్తరాంధ్ర ప్రజలకు ఉచిత వైద్యం అందించాలి .. మాజీ విసి ప్రొ။కె.ఎస్.చలం



విశాఖపట్నం: విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పిపిపి పేర ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకుండా ప్రభుత్వమే నడపాలని ద్రవిడ యూనివర్శిటీ పూర్వ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ఎస్.చలం కోరారు. సిపిఎం పార్టీ నిర్వహించిన 48 గంటల నిరాహారదీక్ష గురువారంతో ముగిసింది. ఈ దీక్షలలో కూర్చున్న సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఆర్.కె.ఎస్.కుమార్‌కు ఆయన నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసారు. పార్టీ మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, ఆరిలోవ జోన్ కార్యదర్శి పి.శంకరరావు, జోన్ నాయకులు బి.సూర్యమణి, ఎస్.రంగమ్మ, ఐసినాయుడు, నజీర్, రాజ్‌కుమార్, కుమారి, చిట్టిరాణి, భారతిలకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.లోకనాధం, ఐద్వా నగర కార్యదర్శి ఆర్.ఎన్.మాధవి, సిపిఎం కంచరపాలెం జోన్ కార్యదర్శి బి.పద్మలు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కమిటీ సభ్యురాలు పి.మణి అధ్యక్షత వహించారు.

ఈ దీక్షల ముగింపు సందర్భంగా ప్రొ.చలం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోనే ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంత ప్రజానీకానికి ఉచితంగా మెరుగైన వైద్య సేవలందించే కనీస బాధ్యత ప్రభుత్వానిదని పేర్కొన్నారు. విమ్స్ చుట్టప్రక్కల 25 కార్పొరేట్ హాస్పటల్స్ ఉన్నాయి. పర్మినెంట్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేసారు.

*ప్రజల ఆరోగ్యం బాధ్యత పభుత్వానిదే*

కె.లోకనాధం

విశాఖ నగరం, ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పటికే అనేక విష జ్వరాలు వచ్చి మరణిస్తున్నారు. మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చినా ప్రభుత్వం వైద్యసదుపాయాలు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేసారు. మొదటి నుండి సిపిఎం విమ్స్‌కు 100 కోట్లు నిధులు విడుదల చేయాలని, శాశ్వత డాక్టర్లను, నర్సులను నియమించాలని డిమాండ్ చేస్తున్నా పెడచెవిన పెడుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే విమ్స్‌కు మాత్రం నిధుల్వేవని చెప్పడం పచ్చి దుర్మార్గం. ప్రజల ఆరోగ్యాలను చూడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది.

వివిధ ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం

సిపిఎం నాయకులు, కార్యకర్తలు చేపట్టే 48 గంటల దీక్షా శిభిరానికి సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఐద్వా నగర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.మాధవి, స్టీల్‌ప్లాంట్ పర్మినెంట్ మరియు కాంట్రాక్ట వర్కర్స్ యూనియన్ నాయకులు కె.ఎం.శ్రీనివాస్, టి.వి.కె.రాజు, జివిఎంసి సిపిఎం మాజీ ఫ్లోర్ లీడర్ బొట్టా ఈశ్వరమ్మ, సిపిఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి డి.అప్పలనాయుడు, పెందుర్తి నాయకులు జి.అప్పలరాజు, డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు కె.ఫృద్వీరాజ్, యుఎస్ఎన్ రాజు, భగత్‌సింగ్ ఆటో స్టాండ్ నాయకులు రాజేష్ తదితరులు కాలనీల నాయకులు వచ్చి తమ సంఘీభావాన్ని తెలిపారు.

## ముఖద్వారాలు నిర్మాణానికి శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలి డివిజన్‌లో నూకాలమ్మ గుడి వద్ద ఏడు లక్షలతో రెండు ముఖ ద్వారాలు నిర్మాణానికి భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయ్ బాబు, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు గాడు అప్పల నాయుడులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్ భీమిలి జోనల్ కమిషనర్ పి.దుర్గా ప్రసాద్, ఆలయ పూజారి చౌదరి సత్యరాజు, గాడు సన్యాసి నాయుడు, పి.యోగి, గిడుతూరి శ్రీనివాసరావు, జి.పోలిరాజు, కనకల అప్పల నాయుడు, అప్పికొండ అప్పల నాయుడు, వి.దుర్గారావు, అలయ కమిటి సభ్యులు వి.తాతాజీ, ఎం.గొల్లబాబు పాల్గొన్నారు.

# పార్టీ పూర్వవైభవానికి కృషి

### పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పిలుపు



విశాఖపట్నం: కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి కృషి చేయండని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణం రాజు శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. గురువారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర అధ్యక్షులు బెహరా భాస్కరరావు అధ్యక్షతన ఉత్తర నియోజకవర్గం కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ద్రోణంరాజు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో పార్టీ బలీయంగా ఉందని కార్యకర్తలు నిరుత్సాహ పడనవసరం లేదని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో సమష్టిగా ఉన్న కార్యకర్తలు, వార్డు అధ్యక్షులను అభినందిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న గౌరవం ఏ పార్టీలో కూడా దక్కదని, అది గమనించని నాయకులు పార్టీ నుంచి వెళ్లిపోతున్నారని అన్నారు. ఇప్పటికే వెళ్లిన నాయకులకు ఎంత గౌరవం దక్కుతుందో చూస్తున్నామని చెప్పారు. నిజమైన కార్యకర్తలు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నారని వారందరూ కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి కృషి చేయాలని కోరారు.

నగర అధ్యక్షులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జిను పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి నియమిస్తారని చెప్పారు.

రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ కార్యదర్శి కృష్టఫర్ ఈ నెల 13న నగరానికి రానున్నారని తదుపరి రాష్ట్ర ఇన్‌చార్జి ఉమెన్ చాంది ఈ నెల 19న నగరంలో పర్యటించనున్నారని ఈ రెండు కార్యక్రమాలను కూడా కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, ఎస్సీ సెల్ చైర్మన్ కొల్లాబత్తుల వెంగ'రావు, సీనియర్ నాయకులు మల్ల ఈశ్వరరావు, గొంటు మోహన్‌రావు, ఆనందకుమార్ రెడ్డి, గొంపా గోవింద్, తోట దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసార భారతిలో బాలభాను విద్యార్థుల గానం






మురళీనగర్: బాలభాను విద్యార్థులు ప్రసార భారతి ఆకాశవాణి, విశాఖపట్నంనందు వారి గొంతు వినిపించారు. ఆలిండియా రేడియో వారు ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ముందుగా గణపతి స్తుతి వినిపించారు.

తరువాత జాతీయ నాయకులైన జవహర్‌లాల్ నెహ్రూ గురించి, తరువాత మంచి వాక్యాలు, పర్యావరణ పరిరక్షణ చెట్ల పెంపకాలు ఉపయోగాలు, పొడుపు కథలు, నీతి వద్యాలు మొదలైనవి చదివి వినిపించారు.

ఈ కార్యక్రమంలో 8, 9 తరగతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రసారభారతి సందర్శనలో బాలభాను విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్‌విఎస్ సుభశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ మనోరమణి, పిఇటిసార్ సిహెచ్. రమణా రావు, సంగీత ఉపాధ్యాయురాలు ఉమ మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## తగరపువలసలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు గురువారం తగరపువలస డివిజన్ లో నూతన ఫించన్లు పంపిణీ చేశారు. అలాగే సి.సి. రోడ్డులు మరియు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్, సెక్రటరీ దేముల్లు, కొప్పల కృష్ణ, రవ్వ వెంకట్రావు, కెఎస్ఎమ్ సుధాకర్, భీమిలి జోనల్ కమిషనర్ దుర్గా ప్రసాద్, చిలకా నర్సింగరావు, తమ్మిన సూరిబాబు, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా.నూకరాజు జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఢిల్లీ రాజ్యం..

ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి, లెఫ్టినెంట్ గవర్నర్‌కు మధ్య సాగుతున్న వివాదంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి పట్టం కట్టేదిగా ఉన్నది. ఇతర రాష్ట్ర (నామమాత్రపు) గవర్నర్ల మాదిరిగా లెఫ్టినెంట్ గవర్నర్ కానప్పటికీ, అతడు స్వతంత్రంగా వ్యవహరించకూడదని, మంత్రి మండలి సలహాకు బద్ధుడై ఉండాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు నిచ్చింది. మూడు విడివిడి తీర్పులను వెలువరించినప్పటికీ, అన్నీ ప్రజల చేత ఎన్నుకోబడిన మంత్రి మండలి ఔన్నత్యాన్ని గుర్తించాయి. ఎన్నికైన వారు అయినందువల్ల మంత్రి మండలి నిర్ణయాలను లెఫ్టినెంట్ గవర్నర్ గౌరవించాలని ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా తన తీర్పులో స్పష్టం చేశారు. ఢిల్లీ రాష్ట్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాలను లెఫ్టినెంట్ గవర్నర్ ఎంతో కాలంగా అమలు కాకుండా నిలిపివేస్తున్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో లెఫ్టినెంట్ గవర్నర్ పరిపాలనాధికారి అయినప్పటికీ, అవరోధవాదిగా వ్యవహరించకూడదని ప్రజాస్వామిక పాలనలో అధికారం, జవాబుదారీతనం ప్రజాప్రతినిధులకే ఉంటాయని జస్టిస్ చంద్రచూడ్ తన తీర్పులో వివరించారు. కాలానుగుణంగా రాజ్యాంగ నిబంధనలకు భాష్యం చెప్పాలని, లెఫ్టినెంట్ గవర్నర్‌కు అధికారాలను కట్టబెడుతున్న 239ఎఎ అధికరణాన్ని కూడా రాజ్యాంగబద్ధతకు అనుగుణంగా చూడాలని జస్టిస్ భూషణ్ పేర్కొన్నారు. మంత్రి మండలి ఫైళ్ళను లెఫ్టినెంట్ గవర్నర్‌కు తెలుపవలసి ఉన్నప్పటికీ, ఆయన ఆమోదం అవసరం లేదని కూడా న్యాయస్థానం వివరించింది. లెఫ్టినెంట్ గవర్నర్ మంత్రి మండలితో సామరస్యంగా వ్యవహరించాలని కూడా స్పష్టం చేసింది. ఢిల్లీ పూర్తి స్థాయి రాష్ట్రం కాదు. రాజ్యాంగంలోని ఒకటవ షెడ్యూలు ప్రకారం ఇప్పటికీ కేంద్ర పాలిత ప్రాంతమే. లెఫ్టినెంట్ గవర్నర్‌కు తదనుగుణమైన అధికారాలు ఉంటాయి. అయితే రాజ్యాంగ సవరణల మూలంగా ఢిల్లీ కి, పుదుచ్చేరికి ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలతో పోలిస్తే, ప్రత్యేక అధికారాలు సంక్రమించాయి. ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలలో పార్లమెంటుదే పూర్తి అధికారం. కానీ ఢిల్లీకి ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో కూడిన శాసనసభ ఉంటుంది. భూమి, శాంతిభద్రతల వంటివి మినహా ఇతర అంశాలపై శాసనాధికారం విధా న సభకు ఉంటుంది. దేశ రాజధానిగా ఢిల్లీకున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కొన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే దీపం కింది నీడ మాదిరిగా ఢిల్లీ ప్రజలకు స్వీయ పాలన తృణీకరించకూడదనే ఉద్దేశంతో దాదాపుగా రాష్ట్ర ప్రతిపత్తి ఇచ్చారు. అయితే కాలానుగుణంగా నడక అనేది ప్రజాస్వామ్యం వైపుగా సాగాలే తప్ప కేంద్రీకృత అధికారాలను ప్రవేశ పెట్టకూడదు. సుప్రీం కోర్టు వాస్తవిక పరిస్థితులను గుర్తిస్తూనే, ప్రజాస్వామిక వ్యవస్థవైపు మొగ్గు చూపింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య సమాఖ్య సమతుల్యత ఉండాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నదని కోర్టు పేర్కొన్నది. రాష్ట్రాల పరిధిలోని అంశాలను కేంద్రం హరించకూడదని కూడదని అంటూనే, ఢిల్లీ పరిస్థితి భిన్నమైనదని, రాష్ట్రం కాదని పేర్కొన్నది. అయితే లెఫ్టినెంట్ గవర్నర్‌కు స్వతంత్ర నిర్ణయాధికారం ఉండదని, ఎన్నికైన ప్రభుత్వానికే ఉంటాయని కూడా స్పష్టం చేసింది. గత నవంబర్‌లో కూడా రాజ్యాంగ పీఠం దాదాపుగా ఇదే తరహాలో వ్యాఖ్యానించింది. ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతం అయినందు వల్ల రాజ్యాంగం ప్రాథమికంగా లెఫ్టినెంట్ గవర్నర్ వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ, ఆయన అసంబద్ధంగా ఎక్కువ కాలం ఫైళ్ళను పంపించకుండా వాటిపై కూర్చొని ఉండలేరని స్పష్టంగా చెప్పింది. తుది తీర్పు కూడా లెఫ్టినెంట్ గవర్నర్ వ్యవహారసరళిని తప్పు పట్టేదిగానే ఉన్నది. సుప్రీంకోర్టు రాజ్యాంగ పీఠం స్పష్టమైన తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, ఇక లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పరస్పర సహకారంతో ఢిల్లీ ప్రజలకు ఉత్తమ పాలన అందించడానికి కృషి చేయాలె. ఢిల్లీ ప్రత్యేక పరిస్థితులను అర్థం చేసుకొని వీలైనంత ప్రజాస్వామిక పాలన ఎట్లా అందించాలనేది అందరి లక్ష్యం కావాలె. సంకుచిత రాజకీయాలది పైచేయి కావడం వల్లనే ఇంతకాలం వివాదం తలెత్తింది. లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు కనుసైగ చేయనిదే రాష్ట్రం ప్రభుత్వంతో పేచీకి దిగే అవకాశం లేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొంత పరిణతితో వ్యవహరిస్తే వివాదం ఇంతగా ముదరకపోయేది. ఢిల్లీ ముఖ్యమంత్రి వ్యవహారసరళి నచ్చకపోతే, చర్చల ద్వారా పరిష్కరించుకోవలిసింది. కానీ పరిపాలనకు అడ్డంకులు సృష్టించకూడదు. కేంద్రం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాన్ని తన పరిధిలో పనిచేసుకోనివ్వాలె. కేజ్రీవాల్ కోరుకున్నట్టు ఆయన పరిపాలనా రంగంలో స్వతంత్ర లభించింది. అయితే మిగతా రాష్ట్రాల మాదిరిగా పూర్తి అధికారాలు ఉండవని గ్రహించాలి.

# ఇళ్లు, స్థలాలు పోడు భూములకు పట్టాలకై

## 16న దరఖాస్తుల సమర్పణ

### సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

నర్సీపట్నం : పేదలకు ఇళ్లు, స్థలాలు, పోడు భూములకు పట్టాలకై ఈ నెల 16న అన్ని తహశీల్దార్‌లకు దరఖాస్తులు సమర్పణ కార్యక్రమం విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ పిలుపునిచ్చారు. గురువారం నర్సీపట్నం సిపిఐ పట్టణ సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యే మాట్లాడారు. పేదల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీరు అధ్వాన్నంగా ఉందన్నారు.

ఎన్నో ఏళ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న పట్టాలు ఇవ్వాలనే కనీస ఆలోచన లేకపోవడం దారుణమన్నారు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా పక్కా ఇళ్ల నిర్మాణం ఒక్క అడుగు కూడా వేయడం లేదన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారికి పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. స్థలాలు కొనుగోలు చేసి పేదలకు పంపిణీ చేసే దిశగా ఆలోచనలు చేయాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 19లక్షల ఇళ్లు నిర్మిస్తామని అసెంబ్లీలో వాగ్ధానం చేసిన ముఖ్యమంత్రి నేడు విశాఖజిల్లాలో కేవలం 19వేల గృహ ప్రవేశాలు జరుపుతామని ప్రచారం చేయడం విఫలమయ్యారనే విషయం రుజువు చేసిందన్నారు.

కేవలం జన్మభూమి కమిటీ సభ్యులు అమ్ముకున్నవి అవడం వల్ల పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.కొండలరావు, నర్సీపట్నం సెక్రటరీ రుత్తల అప్పల నాయుడు(పెదబుజ్జి), పట్టణ సమితి సభ్యులు మార్తి అప్పలరాజు, చోడే శ్రీనివాసరావు, కామిరెడ్డి సూర్యవతి, అచ్చియ్యలు దీపు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారు ఆలయానికి లక్ష రూపాయలు విరాళం

### బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి



అచ్యుతాపురం: అమ్మవారు ఆలయానికి బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి బ్రాండిక్స్ సంస్థ ద్వారా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. గురువారం మండలంలోని దిబ్బపాలెం పంచాయితీ (సెజ్ కాలనీ)లో నాయనమ్మపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన కొత్తమ్మ తల్లి, బండమ్మతల్లి దేవాలయంలో అమ్మ వార్ల విగ్రహ ప్రతిష్టలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీర్వాదాలతో సంస్థను విస్తురిస్తున్నామని, స్థానిక యువ తులకు కొత్తగా నాలుగు వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ బైలపూడి లక్ష్మిరభవాని, గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ బైలపూడి శ్రీ రామదాసు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా పేదలకు భరోసా



చంద్రన్న బీమా చెక్కును అందిస్తున్న మంత్రి సతీమణి

గొలుగొండ : మండలంలోని ఎర్రవరం, ఏటిగైరంపేటలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబానికి సిఎం రిలీఫ్‌ఫండ్ నుండి చెక్కులు మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రన్న బీమా పేదలకు వరమన్నారు. కుటుం బాలకు ప్రభుత్వం అందించే నగదు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఏటిగైరంపేటల లోకా సత్తిబాబు ప్రమాదవశాత్తు మృతి చెందటంతో సిఎం రిలీఫ్ ఫండ్ నుండి లక్షా 28వేలు, ఎర్రవరంలో సాధారణ మరణం పొందిన సప్పా గోవింద కుటుం బానికి రూ.2లక్షల చెక్కులను ఆమె అందించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి నూకరాజు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ విజయ్ బాబు భీమిలి బీచ్ పార్కు సుందరీకరణకు 12 లక్షలు, 23వ వార్డు గొల్లలపాలెం లో26 లక్ష తో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు అలాగే భీమిలి డివిజన్ 23వ వార్డు గొల్లలపాలెం లో నూతన గృహప్రవేశం చేసి . ప్రారంభించారు.అనంతరం నూతన ఫించన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పి.దుర్గా ప్రసాద్, గాడు అప్పలనాయుడు గంటా నూకరాజు, సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్, గాడు సన్యాసినాయ్డు,పి.యోగి, గిడుతూరి. శ్రీనివాసరావు ,కనకల అప్పలనాయుడు, జి.పోలిరాజు వి.కోదండ ,కోండ్రు శేఖర్, వి.పోతురాజు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కవి సమయం

### ఆడపిల్ల

ఆడపిల్ల పుట్టినప్పడే 'మైనస్' అన్న పెదవి విరుపులు  
ఇవి ఏమీ తెలియని పసిపాప బోసినవ్వులు  
యుక్త వయసు రాగానే మగపిల్లల మధ్యకెళ్ళొద్దని  
తల్లి చీవాట్లు  
చదివింది చాలులే ఆడపిల్లకు చదువెందుకని  
తండ్రి అరుపులు  
ఉద్యోగం చేసే ఆడవారి పట్ల  
తోటివారి ఆకలిచూపులు  
మగమహారాయుడిలా ఉద్యోగం చేస్తుందని  
చుట్టుపక్కల వాళ్ళ సూటిపోటు మాటలు  
అన్ని రంగాల్లో మగవాళ్ళతో  
సమానంగా వున్నా  
ఆడవాళ్ళకు తప్పలేదు ఈ బాధలు

...కవితా రచన  
వైదా ఈశ్వరరావు  
సెల్ నెం:7674942843

# పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి : అష్ఠమి రా.8.02; రేవతి రా.తె.3.26; మ.వ.3.07ల 4.45.

శుక్రవారం 06-07-2018

**మేషం** : మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.బంధువులను కలుసు కుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్న పుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధి క్యత, ప్రయాస లెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.

**వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

**మిధునం** : స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

**కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి.

**సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమ వుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

**కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

**తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది.

**వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

**ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

**మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

**కుంభం** : కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధిక మవుతుంది.

**మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.



# సంపదలను ప్రసాదించే శివుడు

## సంకీర్తన

జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమ శివుడిని పూజించడం వలన ఫలితం ఉం టుందని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబు తున్నాయి. సోమవారం పరమ శివుడికిఅత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరు తాయని ఆధ్యాత్మిక గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

### ఆపదలు తొలగించే అమ్మవారు


శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని ..

సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి.

అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమ ర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలా కుతలం చేస్తుంటాయి.

అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంతో
READY TO OCCUPY FLATS
విశాఖపట్నం, బౌడారా రోడ్డులో మనోరమా థియేటర్ ప్రక్కన ప్రధానమంత్రి ఆవాసయోజన పథకంతో, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్‌తో గల ఫ్లాటు 2.67 లక్షల సబ్సిడీతో లభించును. సొంతగృహం లేనివారు మాత్రమే అర్హులు. కావలసిన వారు పరిశీలించి బుక్ చేసుకోగలరు.
STC PVT. LTD.
Visakhapatnam.
63010 38815
63010 31410
86889 26966
0891-2722459

### చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే

# ఉన్నతస్థాయికి చేరుకోవచ్చు

## ఎస్ఐ తారకేశ్వరరావు



అచ్యుతాపురం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఎస్ఐ తారకేశ్వరరావు అన్నారు. గురువారం మండలం లోని మత్స్యకార గ్రామమైన పూడిమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు చదువు, క్రీడలలో పాల్గొనడం వలన కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని, క్రీడలు వలన ఉద్యోగ భవిష్యత్ కూడా వుంటుందన్నారు. విద్యార్థులు ఆటలతో పాటు మానవ సంబంధాలు, విలువల పట్ల అవగాహన కల్గి ఉండాలన్నారు. బాలికలు అధైర్యపడకుండా ఎవరైన వేధింపులకు గురిచేస్తే తక్షణమే పోలీసులకు సమాచారమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందిస్తున్నారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పోలీసులు ఇల్లా శ్రీను, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమశాఖ అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా నిర్వహించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన



విశాఖపట్నం: మహిళా శిశు సంక్షేమశాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా నిర్వహించాల్సిందిగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమశాఖ సిడిపివోలు, పౌర సరఫరాల శాఖాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్న అమృత హస్తం, బాలమృతం, సప్లమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రామ్, గోరుముద్దలు, సబల పథకాలను అన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేసే గుడ్లు బయట మార్కెట్లలలో, షాపులలో విక్రయించడం తదితరాలు తెలిశాయని, సంబంధిత అంగన్వాడీ టీచర్లు, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, సప్లయర్స్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరుకులైన బియ్యం, పప్పు, నూనె, ఉప్పు, గుడ్లు, పాలు, బాలమృతం తదితరాలను తీసుకునేటప్పుడు పూర్తి వివరాలను రిజిష్టర్లో నమోదు చేసి, మొబైల్‌లో ఫోటో తీసి తనకు గ్రూపులో పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అన్ని కేంద్రాలకు మరుగుదొడ్ల నిర్మాణాలు, నిరంతర నీటి సౌకర్యం ఉండేలా చూడాలన్నారు.

స్థల అనుకూ లతను బట్టి నీటి వసతి ఉన్న ప్రాంతంలో న్యూట్రి గార్డెన్లను పెంచాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్, కె. దినేష్ కుమార్, ఐసిడిఎసం పిడి చిన్మయిదేవి, నిర్మలాభాయి. సువార్త వాణి, డియం సివిల్ సప్లైస్ వరకుమార్, సిడిపివోలు తదితరులు పాల్గొన్నారు.

# దేశపాత్రునిపాలెంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం ప్రారంభం

## హాజరైన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



పరవాడ: యాభైఐదోవ వార్డు దేశపాత్రునిపాలెంలో గురువారము తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి హాజరై అతని చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు, ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, మాదంశెట్టి నీలబాబు, వార్డు అధ్యక్షులు పాల అచ్చిల నాయుడు, విల్లా రామ్మోహన్‌కుమార్, స్టేట్ టిఎన్ టియుసు ఉపాధ్యక్షులు, పిల్లా ప్రసాద్, కర్రి శ్రీనువాసురావు, దుర్గాప్రసాద్ అధిక సంఖ్యలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం

## ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు



కంచరపాలెం : అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యం గా పనిచేస్తామని పనిచేస్తామని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. జీవీఎంసీ 39 వ వార్డు పరిది మాధవధార ప్రాంతం ఉడా కోలని కమ్యూనిటీ హల్ లో గురువారం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు సమక్షంలో సుమారు 75 మంది స్థానిక మహిళలు బిజెపి లో చేరారు. ఈమేరకు పార్టీ లో చేరిన మహిళలకు కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు . కార్యక్రమంలో పాల్గున్న ఆయన ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిథులు జవాబు దారి తనం వుండే విదంగా పాలన అందించాల్సి ఆవశ్యకత వుందన్నారు. ఎమ్మెల్యే తగిన చొరవ చూపితేనే నియోజకవర్గం అబివృద్ధి సాధ్యమని అన్నారు.అవినీతి పరులైన పలు ప్రభుత్వ శాఖ ఉన్నత అధికారులను ఎసిబి అధికారుల సహకారంతో వారిపై సోదాలు నిర్వహించి వారి ఆస్తులను జప్తు చేసిన సందర్భాలు ఉన్నా యన్నారు. ఉత్తర నియోజక వర్గం పరిది లో అవినీతి రహిత పాలన అందించే విదంగా చర్యలు చేపట్టామని అన్నారు.

కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

# ప్రేమసమాజం స్కూల్ విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ



విశాఖపట్నం: విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకుని భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలవాలని జాయింట్ పోలీస్ కమిషనర్ నాగేంద్ర కుమార్ అన్నారు. గురువారం ప్రేమ సమాజం ఆడిటోరియంలో కందుల నాగరాజు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థినులకు బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నాగేంద్రకుమార్, రమణమూర్తి ముఖ్య అతిధిగా హాజరయి బస్‌పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్ అని అన్నారు. కెఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాయన్నారు. పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లు, దుస్తులు, నిరుపేద మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు, బియ్యం పంపిణీ చేస్తూ నిర్విరామంగా తమ సేవలను చేపడుతున్నారని కొనియాడారు. ట్రస్టు ఫౌండర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ట్రస్టు ప్రారంభించినప్పటి నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్. ప్రసాద్, ప్రేమ సమాజం స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామలక్ష్మి, వాసవి క్లబ్ ప్రతినిధులు సోమేశ్వరరావు, సూర్య ప్రకాష్‌రావు, టి.కవిత, నళినీదేవి, బద్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న అనకాపల్లిలో

# జిల్లా డప్పు కళాకారుల సమావేశం

దేవరాపల్లి : విశాఖ జిల్లా డప్పు కళాకారుల సంఘము సమావేశం ఈ నెల 9న అనకాపల్లి లో నిర్వహిస్తునట్లు డప్పు కళాకారుల సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి కాటపల్లి అప్పారావు తెలిపారు .స్థానిక విలేకర్లతో ఆయన మాట్లడుతూ సాంప్రదాయ డప్పు వృత్తి ని కాపాడి ,దానిపై ఆధారపడ్డ కళాకారుల సామాజిక భద్రత కోసం పింఛన్లు మంజూరు చేయాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి ,పలు ఆందోళనలు చేపట్టామన్నారు .ఈ మేరకు డప్పు కళాకారులకు ప్రతి నెలా రూ .1500 పింఛన్ ఇచ్చే పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు .దారిద్ర్యరేఖకు దిగువన ఉండి 50 ఏళ్లు నిండిన డప్పు కళాకారులు పింఛన్లకు అర్హులుగా పేర్కొందన్నారు .ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఏలాంటి పింఛన్లు పొందని షెడ్యుల్డు కులముకు చెందిన వారు ,డప్పు కొట్టడం సంప్రదాయ వృత్తి గా చేపడుతున్న వారే ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ఈ నేపథ్యంలో డప్పు కళాకారుల సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు అనకాపల్లిలోని ఆర్ టి సి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న దొడ్డి రాము నాయుడు భవనంలో ఈ సమావేశం జరుగు తుందన్నారు .జిల్లా వ్యాప్తంగా డప్పు కళాకారులంతా హజరై జయప్రదం చేయాలని అప్పారావు కోరారు.

# 25 లక్షల రూపాయలతో పార్క్ అభివృద్ధికి శంకుస్థాపన

సింహాచలం : 72 వ వార్డు పరిధి సింహాచల నగర్ లో పెందుర్తి ఎంఎల్ఏ బండారు సత్యనారాయణ 25 లక్షల రూపాయలు పార్కు అభివృద్ధికి శాంక్షన్ చేసిన నేపథ్యంలో పార్కు శంకుస్థాపన కార్యక్రమం టిడిపి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు పాశర్ల ప్రసాద్ పూజ చేసి కొబ్బరికాయకొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 72 వ వార్డు అద్యక్షుడు పిసిని వరహ నరసింహం ఇతర టిడిపి నాయకులు, కాలనీ వాసులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.



# నిత్యావసర వస్తువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుంది

## అనంతగిరి మండల తహసీల్దారు లింగయ్య



అనంతగిరి : నిత్యావసర వస్తువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని గురువారం అనంతగిరి మండల తహసీల్దారు లింగయ్య వ్యాపారస్తులతో మండల తహసీల్దారు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ప్రతీ వస్తువుపై. జి యస్ టి పరిధిలోనే ధర తీసుకోవాలని అధిక ధరలు తీసుకుంటున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన భాద్యత అందరిమీద ఉందని ఆయన తెలిపారు గ్రామాల్లో పారశుద్యం పై ప్రత్యేక అవగాహన నిర్వహించామని ఆయన తెలిపారు ఈ సమావేశంలో అనంతగిరి వ్యాపారస్తులు ప్రెసిడెంటు వీరాస్వామి. రాధా కృష్ణ. తిరుపతి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఎల్.నెం.200/2018/ సీ.స.
తేదీ: 04/07/2018

జిల్లా సంయుక్త కలెక్టర్ & కా.అ.,
అర్బన్ ల్యాండ్ సీలింగ్
విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ విద్య పెదపంకి తండ్రి మల్లిఖార్జునరావు పెదపంకి గారు ఈ క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర దృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము |
| --- | --- | --- |
| బుచ్చిరాజుపాలెం | 66/IA2 | 22.575 చ.మీటర్లు<br>డోర్ నెం. 21-147/10 |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర దృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సం. సి.చంద్రశేఖర్ రెడ్డి/-
జిల్లా జాయింట్ కలెక్టర్ తరపున
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్
విశాఖపట్నం

### సాముహిక గృహప్రవేశాలు ప్రారంభం

భీమునిపట్నం : భీమిలి మండలం లోని సాముహిక గృహ ప్రవేశాలను భీమిలి ఎంపిపి యరబాల కృష్ణవేణి ప్రారంభించారు. మండలం లోని నాగమయ్యపాలెం లో 87 ఇల్లు అదే విధంగా అమనాంలో గృహప్రవేశాలును ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారు.

### అట్టహాసంగా సాముహిక గృహ ప్రవేశాలు

గొలుగొండ : మండలంలో పలు గ్రామాల్లో 398 గృహాల్లో ప్రవేశాలు కార్యక్రమాలు గురువారం అట్టహాసంగా నిర్వహించారు. నిరుపేదలకుగూడు కల్పించాలనే లక్ష్యంతో టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ అన్నారు. 2018-2019 ఏడాదిలో ఇళ్లు లేని ప్రతీ నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, సుర్ల బాబ్జి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి నూకరాజు, నాయకులు కొల్లి సత్యనారాయణ, చిటికెల సాంబమూర్తి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ఏఈ రామలింగస్వామి, దొరబాబు పాల్గొన్నారు.

### 80 కేజీల

# గంజాయి పట్టివేత



రోలుగుంట : రోలుగుంట పోలీసులు కారులో తరలిస్తున్న 80 కేజీల గంజాయిని గురువారం పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఎస్సై హరికృష్ణ అందజేశారు. ఆధ్వర్యంలో రోలుగుంట పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో వాహనాల తనిఖీలు చేస్తుండగా ఏపి16ఎయు 2255 టాటా ఇండిగో కారును తనిఖీ చేయగా 80కేజీల గంజాయి పట్టుబడిందన్నారు. కారులో ఈస్ట్ గోదావరికికి చెందిన రావాడ సురేష్(29), హరిబాబు(29), రోలుగుంట మండలం బుచ్చంపేటకు చెందిన గల్లి బాలరాజు(45), తమిళనాడుకు చెందిన గణేష్‌పచ్చయ్(52)లను అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, రూ.33వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది
నేను, కొల్లుపాకల ఆనంద్,
S/o. కొల్లుపాకల సంజీవ్
అను నేను ఈనెల 2వతేదీన ఉదయం 10.30 గంటలకు ఆటోలో శ్రీహరిపురం నుంచి నావల్ డాక్‌యార్డు వైపు వెళ్తుండగా మార్గం మధ్యలో నా పాస్‌పోర్టు పడిపోయినది.
పాస్‌పోర్టు నెంబర్
B 1781950
ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగోరుచున్నాను.
డోర్.నెం.71-31-1635.
కాకరలోవ, గాంధీగ్రాం,
విశాఖపట్నం-530005.
సెల్ నెం: 7287998626

# అక్రమ రొయ్యల చెరువులు ధ్వంసం

తాళ్ళరేవు : అనమతులు లేకుండా 40 ఎకరాలలో సాగుచేస్తున్న రొయ్యల చెరువులను రెవెన్యూ అధికారుల ధ్వంసం చేశారు. తహశీల్దార్ లోరా జోసఫ్, అధికారుల బృందం ఇంజురం పంచాయతీలోని 18 మంది రైతులు అక్రమంగా రొయ్యల చెరువులు సాగుచేస్తున్నారని కొంతమంది గతంలో ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా సాగు చేస్తున్న ఉప్పు నీటి రొయ్యలు, చేపల చెరువులను నిలుపుదల చేయాలని సాగి వెంకట కృష్ణంరాజు 2017 డిసెంబర్ 16న కోర్టులో దావా వేశారన్నారు. దీనిపై కోర్టు పరిశీలించి జనవరి 2018లో ఆ చెరువులు నిలుపుదల చేయాలని తీర్పునిచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో 18మంది రైతులకు ఆక్వా సాగు నిలిపివేయాల్సిందిగా నోటీసులు జారీ చేశామన్నారు. దీనికి రైతుల నుంచి ఎలాంటి సమాధానం రాలేదన్నారు. కోర్టు ఆదేశాలు అమలు చేయలేదంటూ పిటిషనర్ మరోసారి కోర్టునాశ్రయించడంతో చెరువులను తొలగించాలంటూ స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. దీనిపై మండలంలోని వివిధ శాఖాధికారుల బృందంతో ధ్వంసం చేయడం జరిగిందన్నారు. దీనితో చెరువు నీటి గట్లపై ఉన్న బోరులను తొలగించి సాగుకు అవకాశం లేకుండా చేశామన్నారు.

ప్రభుత్వ అనుమతులు లేనికుండా మండలంలో ఎక్కడా ఆక్వా సాగు చెరువులు తవ్వడానికి వీలు లేదన్నారు. అలాంటి చర్యలకు ఉపక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కేశవ వర్మ, మత్స్య శాఖ సహాయ సంచాలకులు కె. కరుణాకరరావు, ఎఫ్‌డిఓ సిహెచ్. చిన వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖాధికారి ఎ. సిరి, డిప్యూటీ తహశీల్దార్ పద్మజ, విద్యాశాఖ ఎ.ఇ. ఎం.ఆర్‌వి. రాజు ఎ.పి.ఓ. చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా
# ఆక్వా సాగు చేస్తే చర్యలు

యానాం : నియోజకవర్గంలోని పంటపాలాలలో ప్రభుత్వం అనుమతులు లేకుంజా రొయ్యల చెరువులు సాగుచేస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు హెచ్చరించారు. ఆక్వా సాగు చేయాలనుకునే వారు మత్స్య, వ్యవసాయ శాఖ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వనున్నదన్నారు. అలాగే ఏటి గట్లు, గోదావరిలో ఆక్వా సాగు చేసే వారు ప్రభుత్వం అనుమతులు లేకుంటే వాటిని ధ్వంసం చేంయడం జరుగుతుందన్నారు. గోదావరిలోని రొయ్యలు సాగు చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వదన్నారు. అలా ఎవరైనా చేస్తే రొయ్యల సాగు నిలుపుదల చేసుకోవాలని హెచ్చరించారు. మెట్టకూరు, కోరంగి నదీ పాయ పక్కన ప్రభుత్వ భూములలో కొందరు ఆక్రమణదారులు ఆక్వా సాగు చేస్తున్నట్లు అనేక ఫిర్యాదులు వచ్చాయని, ఆక్వా సాగును నిలుపుదల చేయకుంటే ధ్వంసం చేయడమే కాకుండా వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ధవళేశ్వరం ఇరిగేషన్ అధికారులు ఏటిగట్టును పరిరక్షించాలని, ఆక్వా సాగును నిలుపుదల చేయాలని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. కొన్ని రోజులలో అధికారుల బృందం చెరువును పరిశీలించి చర్యలు చేపడతామని ఆయన అన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

తాళ్లరేవు : తాళ్లరేవు, జార్జిపేటలలో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాలకు ముమ్మిడివరం వైకాపా నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ పితాని బాలకృష్ణ ఆర్థిక సహాయాన్ని అందించారు.

మృతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 2,000 నగదు, 25 కేజీల బియ్యం, పిల్లలకు పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పితాని సత్తిబాబు, వీరభద్రరావు, అత్తిలి బాబూరావు, కిల్లి శారద, రెడ్డి లోవతల్లి, రాయుడు గోవిందు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నూతన గృహాలను ప్రారంభించిన యడ్ల రాజా

అన్నవరం/తొండంగి : తూ.గో.జిల్లా తొండంగి మండలంలో ఎన్టీఆర్ నూతన గృహ నిర్మాణ పథకం ద్వారా నిర్మించిన 1300 నూతన గృహాలను గురువారం తొండంగి మండల అధ్యక్షుడు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు శ్రీ యడ్ల బేతాళుడు(రాజా) ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తొండంగి మండల ఉపాధ్యక్షుడు నరహరశెట్టి.సూర్య ప్రకాష్,ఎమ్. మురళీకృష్ణ, ఎమ్.తారకేశ్వర్ రావు,చీకట్ల. చక్రరావు,కామిరెడ్డి.సింహాద్రి, జ్యోతుల.కాశి, గాదె.గిరి మరియు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## త్యగిరి ప్రదక్షిణ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఈవో, పాలకమండలి సభ్యులు



అన్నవరం... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రాలు అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం శ్రీ స్వామివారి గిరి ప్రదక్షిణ రోడ్డు నిర్మాణ పనులు గురువారం ఉదయం దాతల సహకారముతో ప్రారంభించారు.ముఖ్యంగా 13 కిలోమీటర్ల నిడిలిలో 2 కిలోమీటర్ల దేవస్థానం కొండ చుట్టూ పుష్కర కాలువను ఆనుకొని కొండకు ట్రెంచ్ ఏర్పాటు చేస్తూ 20 అడుగుల రోడ్డు పనులను ప్రొక్లెయిన్ సహయముతో కార్యనిర్వహనాధికారి శ్రీ మారిశెట్టి.జితేంద్ర మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు ఈ కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు.ముఖ్యంగా పంపా ప్రాజెక్టుపై పోలవరం కాలువ పనులు నిర్వహిస్తున్న ప్రముఖ కాంట్రాక్టర్లు కృష్ణకిశోర్,భగీరథ మరియు ప్రాజెక్టు మేనేజర్లు వారి సహకారముతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుంది.దేవస్థానం నిధులతో సంభంధము లేకుండా దాతలు గిరి ప్రదక్షిణ రోడ్డు నిర్మాణం చేయుచున్నారు.ఈ కార్యక్రమమును దేవస్థానం అర్చకులు,వేదపండితుల మంత్రోచ్చారణ మద్య గిరి ప్రదక్షిణ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర ట్రస్ట్ బోర్డు మెంబర్లు మట్టే.సత్య ప్రసాద్,కొత్త. కొండబాబు,అవసరాల. వీర్రాజు,సింగిల్ దేవి.సత్తిరాజు,ప్రాజెక్టు మేనేజర్ హరి,ఏసి ఈరంకి.జగన్నాధరావు,ఏఈవో,పిఆర్వో తులా.రాముడు, వైయస్ఆర్ మూర్తి,నటరాజన్ మరియు పర్యవేక్షణ అధికారులు దామెర.కృష్ణారావు, యల్.శ్రీనివాస్ దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసిల హక్కుల సాధనకై వైఎస్ జగన్‌కు వినతి



రావులపాలెం : రాష్ట్రంలో బిసిల్లో అన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని తమ న్యాయమైన సమస్యలు నెరవేర్చాలంటూ వైఎస్ జగన్మోహనరెడ్డికి వినతి పత్రం అందజేసారు. జిల్లాలో వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా జిల్లా బిసి సంక్షేమ సంఘ కార్యదర్శి పితాని రాంబాబు వినతి పత్రం అందజేసారు.

బిసిల్లో అన్ని కులాలకు కార్పోరేషన్‌లు ఏర్పాటు చేయాలని, పదివేల కోట్లతో ప్రత్యేక నిది, బిసి విద్యార్థులకు ప్రత్యేక విద్యానిధి, పూచీకత్తులేని ఋణాలు అందించాలని, కుల వృత్తులపై ఆధారపడిన వార్కి సబ్సిడీతో పనిముట్లు అందించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో బిసిలకు ప్రత్యేక రిజర్వేషనును కల్పించాలి వైఎస్ జగన్మోహనరెడ్డిని కోరారు. రాంబాబు వెంట జిల్లా బిసి నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల తహశీల్దారుగా వెంకటేశ్వరరాజు




రావులపాలెం : రావులపాలెం మండల తహశీల్దారుగా జి. వెంకటేశ్వరరాజు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా తహశీల్దారు మాట్లాడుతూ తాను కృష్ణాజిల్లా, మచిఈపట్నం యూనిట్ 1 తహశీల్దారుగా పనిచేస్తూ బదిలీపై రావులపాలెం వచ్చానని, గతంలో రెవిన్యూ ఇనస్పెక్టరుగా ఇదే ఆఫీసులో పని చేసానని, మండల మెజిస్ట్రేట్‌గా ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజా వాణిలో వచ్చిన అర్జీలు, వినతులను పరిశీలించి ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా ప్రజల న్యాయపరమైన సమస్యలు సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతానన్నారు. ఇప్పటివరకు విధులు నిర్వర్తించిన తహశీల్దారు సిహెచ్ ఉదయ భాస్కర్ బదిలీపై కూనవరం వెళ్ళగా అనంతరం ఇన్‌చార్జ్ తహశీల్దారుగా పనిచేసిన కొప్పిశెట్టి దుర్గారావు పదోన్నతిపై వెళ్ళారు. బాధ్యతలు స్వీకరించిన తహశీల్దారును ఆరై మారే కార్తిక్, విఆర్ఓలు, విఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

# జనసేన పార్టీ ప్రాథమిక సభ్యత్వ సమోదు కార్యక్రమం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసేన పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరం గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్తలు ప్రారంభించారు.మొదటి సారిగా అన్నవరం గ్రామ దేవతైన శ్రీ నేరేళ్ళమ్మ వారి ఆశీస్సులు కొరకు సభ్యత్వ నమోదు పుస్తకాలను ఆమె పాదాలచెంత ఉంచి పూజలు చేసి తరువాత సభ్యులు వద్దకు వెళ్ళి జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు రిటైర్డ్ ప్రిన్సిపల్ టి.రామలింగేశ్వర, నాగం.రమేష్.లోవరాజు,యస్.రమేష్,దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



కాకినాడ/కరప : కాకినాడ రూరల్ మండలం కరప ప్రాథమిక పాఠశాలలో సరోసజీదేవి స్కిన్ హస్పిటల్ అధినేత డా.యరమాటి సత్యనారాయణ,బదిరెడ్డి వెంకన్న(డాల్ఫిన్ హోటల్ కాకినాడ)లు సౌజన్యంతో సమకూర్చిన పుస్తకాలు,బ్యాగ్‌లు ఎమ్మెల్యే దంపతులు పిల్లిఅనంత లక్ష్మి సత్యనారాయణలు విద్యార్థులను అందజేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానముల కంటే విద్యాదానం ఎంతో గొప్పదన్నారు. పేదధనిక తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ విద్య నభ్యసించాలనే సంకల్పంతో పేదవిద్యార్థులకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.తమ ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలు చేపట్టడంజరిగిందని దానిలో భాగంగానే కరపలో బ్యాగ్‌లు,పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# "కెల్ల" కలలు నెరవేరాయి : మంత్రి సుజయ్ కృష్ణ



విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల గృహనిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్మించిన 3 లక్షల గృహాలలోనూతన గృహ ప్రవేశాలు నిర్వహించామని రాష్ట్ర గనులు, భూగర్భ శాఖా మాత్యులు సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు.

గురువారం గుర్ల మండలం కెల్ల గ్రామంలో ఎన్టీఆర్ రూరల్ పథకం క్రింద మంజూరు చేసిన 60 గృహాలకు గాను పూర్తి అయిన 35 గృహాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 లక్షల గృహాల ప్రవేశం ఏనాడూ గతంలోజరగలేదని తెలిపారు.జిల్లాలో ఈ రోజు 16వేల 059 గృహాలను 9 నియోజక వర్గాల్లో ప్రారంభించుకోవడం జరుగుతున్నాదని అన్నారు. ఒక్కొక్క గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఒక లక్షా ఏభైవేల రూపాయలు మంజూరు చేస్తుందని, ఎస్సీలకు అదనంగా మరో 50 వేల రూపాయలు మంజూరు అవుతాయని తెలిపారు. గ్రామాల్లో అర్హులైన అందరికి గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన వారు ఎరికైనా ఇళ్లు నిర్మించుకుని, సాంకేతిక సమస్యతో డబ్బులు రాని వారి వివరాలు అందించినట్లు అయితే అట్టి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. గతంలో పేదల ళ్ళు నిర్మాణానికి జిల్లాకు 5 లక్షలు రూపాయలు, 10 లక్షల రూపాయలు మంజూరు చేసేవారికి, ఇప్పుడు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నమని తెలిపారు. కెల్ల గ్రామంలో 5 కోట్ల రూపాయలు పైగా ఖర్చు చేసి వివిధ అభివృద్ధి పథకాలు చేపట్టామని 2కోట్ల రూపాయలతో సి.సి.రోడ్లు, 5 కిలోమీటర్ల మేర పూర్తి చేశామని వివరించారు. మిగిలిన 2 కి.మీ.రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. వెల్లంపేట గ్రామంలో సి.సి.రోడ్ మంజూరు చేయడం జరిగిందని, ఎస్సీకాలనీలో సామాజిక భవనం మంజూరు, ఇంటింటికి కొళాయిల ద్వారా త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. కెల్ల ప్రజలు రైల్వే ట్రాక్ దాటి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతునన్నట్టు తమ దృష్టికి వచ్చిందని ప్రత్యామ్నాయంగా రోడ్ మంజూరు చుస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎం. హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రోజు 16వేల 059 గృహప్రవేశాలు జరగడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ గ్రామంలో నిర్మించిన గృహాలు చాలా చక్కగా నిర్మించుకున్నారని, నిర్మించుకున్న గ్రామస్థులందరికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామం స్తఓముఖాభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషిచేస్తున్నారని, యువకులు కోరిన విధంగా వ్యయామ శాల ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేస్తున్నామన్నారు. కొంతమంది లబ్ధిదారులు ఇళ్లు పూర్తిగా నిర్మించుకోలేదని వారి ఆధార్ నెంబరు రెడ్ అవ్వడం వలన వారికి ఆన్‌లైన్‌లో పేమెంట్లు జరగడం లేదని, అటువంటి వారి వివరాలు అందజేయాలని ఆమోదు నమోదు అధికారులతో మాట్లాడి తిరిగి పునరుద్ధరణకు తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని మాట్లాడుతూ ఈ గ్రామంలో 60 మంజూరు చేసుకుని గృహప్రవేశాలు చేసుకున్నారని సుందరంగా ఇళ్ళు నిర్మించుకున్నారనిగతంలో డబ్బు ఉన్నవారే ఇళ్ళు నిర్మించుకునే వారని, ఇప్పుడు ప్రభుత్వం పేదవారి కలను సాకారం చేసేవిధంగా గృహాల మంజూరు చేసిందని అన్నారు. గతంలో ప్రభుత్వాలు నిర్మించిన ఇళ్లు , కాళ్ళు చాపుకోవడానికి కూడా వీలులేకుండా ఉండేవని అన్నారు. ఈ గ్రామానికి కావలసిన సి.సి.రోడ్, కళ్యాణ మండపం, వ్యాయామశాల, కమ్యూనిటీ హాల్, రైల్వేట్రాక్‌లో ప్రత్యామానమయ ఏర్పాటు అన్ని అనుమతులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమానికి ముందు నూతన గృహాల ముందు మొక్కలు నాటారు.

# ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయద్దు

**వైయస్సార్ విద్యార్థి విభాగ అధ్యక్షులు రెడ్డి వెంకటేశ్**

విజయనగరం: తెలుగుదేశం ప్రభుత్వం కార్పోరేట్ విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు రెడ్డి వెంకటేశ్ విమర్శించారు. విద్య ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు భాద్యతగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. జిల్లాలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉన్న లోపాలు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ ఉదాసీన వైఖరిపైన పార్టీ ఆదేశం మేరకు వెంకటేశ్ నాయకత్వంలో విద్యార్థినాయకులు గురువారం జిల్లా విద్యాశాఖ ఉప విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో గల ప్రతిపాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. 2014 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ప్రతీ కిలోమీటరుకి ఒక పాఠశాల, ప్రతీమూడు కి॥మీ॥లకు ఒక ప్రాథమికోన్నత పాఠశాల ప్రతి 5 కి॥మీ॥లకు ఉన్నత పాఠశాల ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన పిదప ప్రభుత్వం వాటిని విస్మరించిందని వెంకటేశ్ అన్నారు. ఇప్పటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలు అందించ లేదని ఆయన అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంటనే చొరవ తీసుకొని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు, పంపిణీతోపాటు పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వెంకటేశ్ కోరారు.

## సాహితీ మేరునగ శిఖరం రావూరి భరద్వాజ - యు ఎ నరసింహం

విజయనగరం: సాహితీ మేరునగ శిఖరం రావూరి భరద్వాజ అని ఎపిటిఎఫ్ వ్యవస్థాపకులు యు ఎ నరసింహం మాస్టారు అన్నారు. రావూరి భరద్వాజ జయంతిని పురస్కరించుకుని తెలుగుభాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడుతూ 1927 జూలై 4వ తేదీన కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలో గల మొగులూరు అనే గ్రామంలో జన్మించిన భరద్వాజకు కందుకూరి వీరేశలింగం పంతులు, కొవ్వలి లక్ష్మీనరసింహారావులు స్ఫూర్తిప్రదాతలని, 187 పుస్తకాలు, 500 కథలు, 37 సంకలనాలు, 19 నవలలు, 10 నాటకాలు రాసారని అన్నారు. 2013 ఏప్రిల్ 13వ తేదీన పాకుడురాళ్లు అనే నవలకు గాను జ్ఞానపీఠ పురస్కారాన్ని పొందారని అన్నారు. ఈ సందర్భంగా యు ఎ నరసింహం మాస్టారును తెలుగుభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, ప్రముఖ రచయిత్రి చివుకుల శ్రీలక్ష్మి, గురజాడ ఇందిరాప్రసాద్‌లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ, ఎం సుభద్రాదేవి, పాఠశాల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



*విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధి 47 వార్డు ex-service men కాలనీలో శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయ ముఖ ద్వారానికి శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన విశాఖ నగర YSRCP అధ్యక్షులు డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ల మాజీ MLA విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త .*

# ప్రజల ఆకాంక్ష తెలుసుకోవడానికే ఈ యాత్ర

-భూ దందాలు, భూ దోపిడి తెదేపా నైజం
- భావజాలం అంటే భూములు దోచేయ్యడమా?.....ప్రభుత్వానికి పవన్ సూటిప్రశ్న
- ఉక్కునిర్వాసితులకోసం అవసరమైతే దీక్ష చేపడా...
- తాటాకుల చప్పుళ్ళకు బయపడే వ్యక్తిని కాను
- జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్






గాజువాక: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన జనసేనపోరాట యాత్రలో భాగంగా గురువారం గాజువాక ప్రధాన కూడలివద్ద కిక్కిరిసిన అభిమానులు సమక్షంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ పాల్గొని ప్రజలు ఎదుర్కోంటున్న ప్రజాసమస్యలపై ఉద్వేగభరితంగా ప్రభుత్వంపై ద్వజమెత్తారు. ముందుగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఉక్కు నిర్వాసితులు ఎదుర్కోంటున్న పలుసమస్యలపై చర్చించారు. అవసరమైతే నిర్వాసితులకోసం దీక్షను చేపడతానని అన్నారు. అనంతరం గాజువాకలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికలలో తెదేపాకు మద్దతు తెలిపానని ప్రజాసమస్యలను నెరవేర్చుతుందనే నమ్మకంతో అయితే తెదేపా ప్రభుత్వం కేవలం భూదోపిడి, భూదందాలను ప్రోత్సహిస్తుందని విమర్శించారు. చంద్రాబాబునాయుడిని మళ్ళీ ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే ఉత్తరాంధ్రాన్ని మొత్తం అమ్మేస్తాడని విమర్శించారు. భావజాలం అంటే భూములు దోచేయ్యడమా అని ప్రభుత్వాన్నికి పవన్ సూటిగా ప్రశ్నించారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన భయపడేదిలేదని, తాటాకు చప్పుళ్ళకు బయపడే వ్యక్తిని కానని హెచ్చరించారు. జనసేనపార్టీ కటౌట్లును తొలగించడం దారుణమని మండిపడ్డారు. మధురవాడలో ఏర్పాటు చేసిన ఐటి కంపినీలకు విలువైన భూములను ధారాదత్తం చేయడం దారుణమని అన్నారు. తెదేపాకు మద్దతుగా ఉంటే భూములు అతితక్కువధరకు భూములు కేటాయించడం, వాటిని అవసరమైతే అమ్ముకోవడం లాంటి వెసులు బాటు కల్పించడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. కంపినీలు పెడితే ఉద్యోగాలు వస్తాయనే సాకుతో భూములను ఇవ్వడం దారుణమని అన్నారు. టెంపుల్‌టెన్ కంపినీకి న్యూయార్క్‌లో 10ఎకరాలుంటే విశాఖపట్నంలో దానికి 25ఎకరాలు కేటాయించడం ఎంతవరకు సభబుఅని ప్రశ్నించారు. ఇన్నోవేషన్ కంపినీకి టెంపుల్‌టెన్ కంపినీకి ఇచ్చిన భూములను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ల్యాండ్ మాఫియాపై సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఇప్పటికి అది వాస్తావాలను వెలుగులోనికి తీసుకురాలేదని విమర్శించారు. తెదేపాకు జనసేనపార్టీ ఎంతో అండగాఉందని అయినా జనసేనపార్టీకి జనాలకు తెదేపా మోసం చేసిందని విమర్శించారు. నన్ను ఎవరు తప్పుదోవపట్టించలేదని, తప్పుదోవ పట్టించింది తెదేపానేనని అన్నారు. నా పై ఎన్ని కేసులు పెట్టించిన పట్టించుకోనని అన్నారు. జనసేనపార్టీకి ప్రజాభలం పెరుగుతుందని రానున్నది జనసేనపార్టీకాలమని, ప్రజాసమస్యలు, సంక్షేమం అభివృద్ధికే జనసేనాపార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. జనసేనాపార్టీకి కార్యకర్తలే బలం అని అన్నారు. ప్రజాసమస్యలను ప్రక్కనపెట్టి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే తోలుతీస్తానని హెచ్చరించారు. ప్రజలందరూ ప్రజాసమస్యలపై పోరాటం చేయాలి, రాజకీయాలపై ప్రజలు స్పందించాలి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించేవరకు జనసేనాపార్టీ పోరాటం చేస్తూనే వుంటుందని అన్నారు. విశాఖలో ప్రధానంగా కాలుష్యంపై పోరాటం చేస్తానని అన్నారు. గంగవరం స్టీల్‌ప్లాంట్, పోర్టు కంపినీల వలన కాలుష్యం బారిన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యల పరిష్కరించేవరకు జనసేన పోరాటం చేస్తుందని అందుకు ప్రజల దీవనను జనసేనాపార్టీకి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింతలపూడి వెంకట్రామయ్య, రమణారెడ్డి, కోనతాతారావు, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చివేషాలొద్దు ... నాకు కులపిచ్చి ఉంటే

# మీకు మద్దతు ఇచ్చేవాడినా?





నాయకులు తలచుకుంటే ఒక్క సంతకంతో తలరాతలు మార్చేయవచ్చని తెలిపారు. టీడీపీ నేతల అన్యాయాలను, అక్రమాలను ఇలాగే మౌనంగా చూస్తూ కూర్చుంటే విశాఖలోని డాల్ఫిన్ కొండలను కూడా టీడీపీ నేతలు ఆక్రమించుకుంటారని అన్నారు. తప్పు చేస్తున్నవారిని తానెందుకు ప్రశ్నించకూడదని పవన్ అన్నారు.

చిరంజీవి తుపాకీ అందుకే ఇచ్చారు.. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తనకున్న ఆవేశానికి ఎక్కడ తీవ్రవాద ఉద్యమాల్లోకి పోతాడోనని తన సోదరుడు చిరంజీవి ఆందోళన చెందేవారని తెలిపారు. తనకు ఓ తుపాకీ కొనిస్తే.. ఇంట్లోనే ఉంటాడని భావించి.. ఆనాడు తన అన్నయ్య చిరంజీవి తనకు ఓ తుపాకీ కొనిచ్చారని పవన్ చెప్పారు. తన ఆవేదన, ఆవేశం అన్యాయం మీదనే తప్ప, తుపాకీ కోసం కాదని ఆనాడు తన అన్నకు వివరించలేకపోయానని పవన్ చెప్పారు. తుపాకీ తీసుకున్న వేళ దాన్ని ఎలా ఉపయోగించాలో కూడా తెలియదని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వాలు అన్యాయం చేస్తుంటే ప్రశ్నించకుండా ఎలా ఉంటామని అన్నారు.

**రాజకీయాలపై చిరంజీవిని సూటిగా ప్రశ్నించా..**

రాజకీయాల్లోకి నువ్వెళ్తావా? నన్ను వెళ్లమంటావా? అని తాను చిరంజీవిని సూటిగా ప్రశ్నించానని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆ తర్వాతే తాను రాజకీయాల్లోకి వచ్చానని పవన్ చెప్పారు. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే సంతోషం వస్తుందా? శాంతం ఉంటుందా? అని పవన్ ప్రశ్నించారు.

**కులం అంటగడితే కాళ్లు విరగ్గొడతా..**

టీడీపీ వాళ్లకు మాత్రమే కులం ఉండదు.. ఎవరు ఏ పార్టీ పెట్టినా వారికి కులం అంటగడతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేనకు కులం అంటగడితే కాళ్లు విరగ్గొడతానని హెచ్చరించారు.

తన వద్ద డబ్బులు, మీడియా ఛానళ్లు లేవని.. నిర్భయంగా పోరాడే సత్తా ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కాగా, పవన్ కళ్యాణ్ విశాఖలోని ఉత్తర భారతదేశానికి చెందిన పలువురితో గురువారం భేటీ అయ్యారు.

**చిరంజీవి మాటలు గుర్తొచ్చి...**

తాను 10వ తరగతిలో ఉన్నప్పుడు ఒక యోగి ఆత్మకథ పుస్తకం చాలా ప్రభావం చూపిందని, అన్నీ వదులుకుని శాంతి మార్గంలో వెళ్లాలని నిర్ణయించుకున్నానని పవన్ చెప్పారు. అయితే, అదే సమయంలో చిరంజీవి చెప్పిన మాటలు మళ్లీ నాలో ఆలోచనలు రేకెత్తించాయని అన్నారు. ఏదైనా సాధించి, సంపాదించాక దానిని వదులుకోవడానికి సిద్ధమైనప్పుడు.. ఆ మాట చెప్పు అని



చిరంజీవి అన్నారని.. అందుకే సినిమాల్లో సంపాదించి, రాజకీయ పార్టీ పెట్టి మళ్లీ ప్రజలకే ఖర్చు చేస్తున్నానని పవన్ తెలిపారు. తనకు డబ్బు అవసరం లేదని, సమతుల్యత శాంతి కావాలని పవన్ పిలుపునిచ్చారు.
















## ఉత్తర నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా : బొగ్గు శ్రీను




చేపట్టిన జనసేన పార్టీలో చేరుతున్నట్లు బొగ్గు శ్రీను పేర్కొన్నారు. జనసేన పార్టీలో చేరి ప్రజలకు సేవ చేసి మరింత దగ్గరయ్యేందుకు తాను ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు నేత బొగ్గు శ్రీను పేర్కొన్నారు. పార్టీకి విజయాన్ని చేకూర్చాలని తాను అభిమానంతో విజయశంఖాన్ని గుర్తుగా పవన్ కల్యాణ్‌కు బహుమానంగా అందించారు. డాన్స్‌లో చిరంజీవి, సేవలో మదర్ థెరిస్సా, క్రికెట్‌లో సచిన్, భవిష్యత్తు కోసం పవన్‌ను సీఎంగా చూడాలని బొగ్గు శ్రీను కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పవన్‌తోనే భారతదేశాకి అభివృద్ధి జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మరో అద్భుతం

## ఇస్రో నూతన ఆవిష్కరణ

## క్రూ ఎస్కేప్ సిస్టమ్ ద్వారా వోమగాములు సురక్షితం



శ్రీహరికోట: ఇస్రో మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రయోగాత్మకంగా నిర్వహించిన క్రూ ఎస్కేప్ సిస్టమ్ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఒకవేళ వ్యోమగాములను నింగిలోకి పంపిస్తే, ఆ వ్యోమగాములు సురక్షితంగా బయటపడే విధానాన్ని ఈ పరీక్ష ద్వారా నిర్వహించారు. మానవ సహిత ప్రయోగాలు చేపట్టాలనుకుంటున్న ఇస్రో .. అత్యంత సంక్లిష్టమైన ఈ సాంకేతిక పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. వ్యోమనౌకలో సిబ్బంది ఉండే క్రూ మాడ్యూల్‌ను నౌక నుంచి వేరు చేయాలనుకుంటే.. ఆ ప్రక్రియను ఎలా వేగంగా నిర్వహించాలో ఇస్రో శాస్త్రవేత్తలు ఈ పరీక్ష ద్వారా చేపట్టారు.

దీని వల్ల వ్యోమగాములు సురక్షితంగా ప్రాణాలతో బయటపడే ఛాన్సుంది. శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌లో ఈ పరీక్షను గురువారం నిర్వహించారు. ప్యాడ్ అబార్ట్ టెస్ట్ పేరుతో దీన్ని చేపట్టారు. ల్యాంచ్ ప్యాడ్‌లో ఏదైనా ప్రమాదం జరిగితే, ఆ సమయంలో వ్యోమగాములు సురక్షితంగా బయటపడే ప్రక్రియను క్రూ ఎస్కేప్ సిస్టమ్ ద్వారా పరీక్షించారు. అయిదు గంటల పాటు నిర్వహించిన కౌంట్‌డౌన్ తర్వాత క్రూ ఎస్కేప్ సిస్టమ్ మాడ్యుల్ గాలిలోకి ఎగిరింది. ఈ మాడ్యూల్ సుమారు 12.6 టన్నుల బరువుంది. కేవలం 259 సెకన్లలో పరీక్షను పూర్తి చేశారు. బంగాళా ఖాతం సముద్రంలో ఎగిరిన క్రూ మాడ్యుల్ నుంచి ప్యారాచూట్లు వేరుపడ్డాయి. శ్రీహరికోటకు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఈ ప్రక్రియ జరిగింది. సుమారు 300 సెన్సార్లు మొత్తం ఈ ప్రక్రియను రికార్డు చేశాయి. మాడ్యూల్ శిథిలాలను తీసుకు వచ్చేందుకు మూడు బోట్లను పంపారు.

# సాయం కోసం చూస్తున్న మానసరోవర్ యాత్రికులు

## భారతీయులకు విదేశాంగ శాఖ హెచ్చరిక



దిల్లీ: మానసరోవర్ యాత్రికులను భారత విదేశాంగ శాఖ హెచ్చరించింది. నేపాల్ గుండా యాత్రకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల మార్గమధ్యలో చిక్కుకుపోయే ప్రమాదం అధికంగా ఉందని వెల్లడించింది. నేపాల్‌గంజ్, సిమికోట్, హిల్సా రూట్లలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వల్ల ఇప్పటికే వేలాది మంది ప్రయాణికులు మార్గమధ్యంలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. గత వారం రోజులుగా యాత్రికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. నేపాల్‌లోని సిమికోట్, హిల్సా ప్రాంతాలకు కేవలం హెలికాప్టర్లు, చిన్న విమానాల ద్వారా మాత్రమే వెళ్లడానికి వీలవుతుందనీ... అదీ వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడే వాటిని నడపడం కుదురుతుందని భారత విదేశాంగ శాఖ యాత్రికులకు గుర్తు చేసింది. ఒకవేళ వాతావరణ పరిస్థితులు దారుణంగా మారితే యాత్ర మధ్యలో ఎక్కడైనా నిలిచిపోవాల్సి వస్తుందని, ముఖ్యంగా హిల్సా, సిమికోట్ ప్రాంతాల్లో మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు సరిగ్గా లేవని ప్రయాణికులకు తెలిపింది. ఇప్పటికే వేలాది మంది భారతీయ యాత్రికులు నేపాల్‌లో చిక్కుకుపోయారు. వారిని తిరిగి స్వస్థలాలకు చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. మానస సరోవర్ యాత్ర నుంచి తిరిగొస్తున్న దాదాపు వెయ్యి మంది భారత ప్రయాణికులు వాతావరణ పరిస్థితులు అనుకూలించక టిబెట్‌లో చిక్కుకుని ఉన్నారు. వారు స్వస్థలాలకు చేరుకునేందుకు ఎదురుచూస్తున్నారని నేపాల్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. బుధవారం హిల్సా నుంచి 250 మంది భారత ప్రయాణికులను తరలించారు. గురువారం పది విమానాల్లో 143మంది ప్రయాణికులను సిమికోట్ నుంచి నేపాల్‌గంజ్‌కు తరలించినట్లు ఎంబసీ అధికారులు వెల్లడించారు. ఇంకా సిమికోట్‌లో 643 మంది, హిల్సాలో 350 మంది తరలింపు కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రయాణికుల గురించి తెలుసుకోవడానికి ఎంబసీ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది.

ఇక రైలు ప్రయాణాలకు

# గుర్తింపు కార్డు అక్కర్లేదు

## ప్రయాణీకుల సౌకర్యార్థం డిజిలాకర్

## డిజిటల్ ఇండియాలో భాగంగా ఈ లాకర్




దిల్లీ: రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు గుర్తింపు కార్డును వెంట తీసుకెళ్తే ఎక్కడైనా పోతాయేమోనని ఆందోళన పడుతున్నారా? అయితే ఇక మీదట ఆ భయం అక్కర్లేదు. ఎందుకంటే రైలు ప్రయాణాల్లో ఐడీ కార్డులను తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. ఐడీ ప్రూఫ్‌గా ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లకు బదులు వాటి సాఫ్ట్ కాపీలు చూపిస్తే సరిపోతుందని గురువారం రైల్వే అధికారులు వెల్లడించారు. డిజిలాకర్‌లో సేవ్ చేసి పెట్టుకున్న మీ ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించవచ్చు. డిజిలాకర్ యాప్ సర్వీసును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులోని డిజిటల్ స్టోరేజీలో భారత పౌరులు తమ అధికారిక పత్రాలను క్లౌడ్‌లో భద్రపరుచుకోవచ్చు.

ఇకపై రైలు ప్రయాణాల్లో కూడా డిజిలాకర్‌లో భద్రపరుచుకున్న ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్‌ల సాఫ్ట్ కాపీలను గుర్తింపు కార్డులుగా పరిగణించాలని ఆదేశిస్తూ అన్ని రైల్వే జోనల్స్‌లోని ప్రిన్సిపాల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్లకు సందేశం పంపించారు. డిజిలాకర్‌లోని ఇష్యూయిడ్ డాక్యుమెంట్స్ విభాగంలోని ధ్రువీకరణ పత్రాలను మాత్రమే ప్రూఫ్‌గా పరిగణించాలని, అప్‌లోడెడ్ విభాగంలోనివి కాదని స్పష్టం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఈ డిజిలాకర్‌ను ప్రవేశపెట్టారు. క్లౌడ్ ఆధారిత ఈ యాప్ సీబీఎస్ఈతో కూడా అనుసంధానమైంది.

విద్యార్థులకు మార్కుల పత్రాలను డిజిటల్ వర్షన్‌లో అందించేందుకు దీన్ని ఉపయోగించుకుంటారు. డిజిలాకర్‌లో సబ్‌స్క్రైబర్లు తమ పాన్ నెంబరు కూడా చేర్చుకోవచ్చు.

# కన్నడ రైతులకు శుభవార్త

బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ రుణమాఫీతో మొత్తం రూ.34వేల కోట్ల అప్పులు మాఫీ కానున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చుకునేందుకు కుమారస్వామి ఈ రుణమాఫీని ప్రకటించారు. ఈ పథకం ప్రకారం రూ. 2 లక్షల వరకు పంటరుణం మాఫీ అవుతుంది. వాళ్లు తిరిగి కొత్త రుణాలు తీసుకోవచ్చు. అలాగే గడువులోపు రుణాలు తిరిగి కట్టేసిన రైతులకు ప్రోత్సాహకంగా రూ.25వేలు ఇస్తున్నట్లు వెల్లడించారు.

ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్-జేడీఎస్ పొత్తుతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం విదితమే. ముఖ్యమంత్రి కుమారస్వామి గురువారం బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో పెట్రోల్, డీజిల్‌లపై పన్ను పెంచేందుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. పెట్రోల్‌పై ప్రస్తుతమున్న 30 శాతం పన్నును 32శాతానికి, డీజిల్‌పై 19శాతం నుంచి 21 శాతానికి పెంచనున్నట్లు తెలిపారు. దీంతో పెట్రోల్ ధరలు లీటరుకు రూ.1.14, డీజిల్ లీటరుకు రూ.1.12పైసలు పెరుగుతుందని స్పష్టం చేశారు.

రూ.211కోట్ల వ్యయంతో ఇందిరా క్యాంటీన్లను విస్తృతం చేస్తామని కుమారస్వామి వెల్లడించారు. దేశీయ మద్యంపై అదనంగా 4శాతం ఎక్సైజ్ సుంకం పెంచుతున్నట్లు కుమారస్వామి ప్రకటించారు.

# పేదవాడికి సొంతిల్లు ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



గాజువాక: ప్రతీ పెదవాడికి సొంతింటికల నెరవేర్చడమే ప్రభుత్వం లక్ష్యంగా ముందుకుసాగుతుందని విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేసారు. గురువారం కొత్తగాజువాక కూడలి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్టిఆర్ గృహకల్పద్వారా నిర్మించిన గృహాలకు సామూహిక గృహప్రవేశాలు నిర్వాహణ చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద మెత్తంలో గృహాలు మంజూరు అయ్యాయన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాధాలుతెలిపారు. కేవలం గాజువాకలో 3500 గృహాలు పూర్తి కాబడ్డాయని వాటికి గృహప్రవేశకార్యక్రమం జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నియోజవర్గంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా జిఓ నెం.301ద్వారా గాజువాక హౌస్ కమిటీ సమస్య పరిష్కరించినట్లు తెలిపారు. రానున్న మరిన్ని గృహాలను మంజూరు చేసేవిధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టిఆర్ గృహ లబ్దిదారులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పల్లా రాష్ట్ర ముఖ్యమంత్రితో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పల్లాశ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, ప్రసాదుల శ్రీనివాసరావు, వియ్యపు కొండబాబు, వార్డు అధ్యక్షులు గంటాబ్బాయి,జెడ్సీ, హౌసింగ్ పి.డి, డి.ఈ, ఈఈ, తాహాశీల్దార్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం అఫిడవిట్ 'కౌంటర్'కు ఏపీ నిర్ణయం!

## అఫిడవిట్‌లో చెప్పిన దానికి పొంతన లేదు

## ఏపీ మంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టం అమలుపై సుప్రీం కోర్టులో కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సమాయత్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ అంతా తప్పుల తడకగా ఉందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ అఫిడవిట్ సుప్రీం కోర్టును తప్పుదారి పట్టించేదిగా ఉందని ఏపీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. గురువారం (జులై 5) అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ.. విభజన చట్టంలో చెప్పిన దానికి, అఫిడవిట్‌లో పెట్టినదానికి పొంతనలేదని ఆయన అన్నారు.



ఏపీ రాష్ట్రానికి అన్ని రకాల హామీలను అమలు చేశామని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌ను యనమల తప్పుబట్టారు. అందులో అన్నీ అబద్దాలనే చేర్చారని ఆరోపించారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారం ఇచ్చిందన్నారు. తొలి ఏడాది ఆర్థికలోటుపై కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ చెప్పిన ఫార్ములా గురించి అఫిడవిట్‌లో ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. పోలవరం ప్రాజెక్టులో ఆర్ అండ్ ఆర్ గురించి స్పష్టతనివ్వకపోవడంపై యనమల అసంతృప్తి వ్యక్తం చేశారు.

రైతులకిచ్చిన సొమ్మును కూడా ఆర్థికలోటు నుంచి మినహాయించారని కేంద్రాన్ని దుయ్యబట్టారు. కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌పై వైసీపీ అధినేత జగన్, జనసేన అధినేత పవన్ ఎందుకు స్పందించడంలేదని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ అఫిడవిట్ పార్లమెంట్‌ను అవమానపరిచేలా ఉందని.. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని యనమల తెలిపారు.

# రైస్ మిల్లులపై విజిలెన్స్ దాడులు

విశాఖపట్నం : చోడవరం మండలం వెంకన్న పాలెం వద్ద రెండు రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు గురువారం ఉదయం దాడులు నిర్వహించారు . ఈమేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ డి.కొటేశ్వరావు వివరాలు వెల్లడించారు . చోడవరం మండలం వెంకన్న పాలెం వద్ద నిర్వహిస్తున్న శ్రీ సాయి లక్ష్మి రైస్ అండ్ ఫ్లోర్ మిల్ , పి. వాసవి స్టీమ్ అండ్ ఫ్లోర్ మిల్‌లో బియ్యం నిల్వ చేశారన్న మేరకు దాడులు నిర్వహించమన్నారు.

చదవండి.. చదివించండి
విజయభాను

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

ఈనెల 27 నుండి సెప్టెంబర్ 25 వరకు

# ఋషికేశ్‌లో చాతుర్మాస్య దీక్షలు



విశాఖపట్నం: షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి ఈనెల 27 నుండి సెప్టెంబర్ 25 వరకు ఋషికేశ్‌లో శ్రీ శారదా పీఠం శాఖా భవనంలో చాతుర్మాస్య దీక్ష నిర్వహించనున్నారు. గురువారం బయలుదేరి కాశీలో సాధు సమ్మేళనంలో పాల్గొని, కాశీ విశ్వేశ్వరుని దర్శించుకొని 8న ఋషికేశ్ చేరుకుని, వారం రోజులపాటు చుట్టుపక్కల గల హిమాలయ మారుమూల గిరిజన ప్రాంతాలను సందర్శించాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ప్రపంచం దేశాలలో అన్నింటికన్నా మన భారతదేశం సంస్కృతి, సాంప్రదాయాలు చాలా విశిష్టమైనవని అన్నారు. చాతుర్మాస్య దీక్ష ఒక తపస్సు లాంటిది. వారు బోధించిన భగవద్గీత, బ్రహ్మసూత్రాలు మరియు ఉపనిషత్తులను బోదించడం గొప్పతనం. ఆ ప్రాంతాలలో చాలా సంస్కృత కళాశాలలో ఉండే విద్యార్థులకు భోజనం, ప్రోత్సహకాలు ఇవ్వటం శ్రీ శారదాపీఠం ఆనవాయితీగా వస్తుంది. ఋషికేశ్ క్షేత్రపాలకుడైన వీరభద్రుని ఆలయానికి అతి సమీపంలో, భరతుడు స్థాపించిన భరతమందిర్ దగ్గరలో, పవిత్రా గంగానది సమీపంలో ఈ చాతుర్మాసం నిర్వహణ జరుగుతుండటం చాలా ఆనందంగా వుందని స్వామి తెలిపారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

## కొద్ది శ్రమతో ఎంతో పరిశుభ్రత

### డాక్టర్ ప్రభావతి




ఆరిలోవ: గత ఐదు రోజులుగా హిందుస్తాన్ పెట్రోలియం వారి ఆధ్వర్యంలో అరిలోవలోని స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ వారు నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా సింహాచలంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర అధిపతి డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ, కొద్దిపాటి సహనం, శ్రమ ప్రదర్శిస్తే పరిశుభ్ర పరిసరాలను అందరూ తీర్చి దిద్దుకోగలరని ఆకాంక్షించారు. అనారోగ్య సమస్యలు లేని సమాజ నిర్మాతలు ప్రతీఒక్కరు కావాలని నైపుణ్య సంస్థ ఇంచార్జ్ సి.వి.నరసింహ దాసు కోరారు. ఆసుపత్రి వాడకానికి లక్ష రోగుల చీటీలను, శుభ్రతా పరికరాలు, రసాయనాలను సమాజ సేవకుడు బి.వి.రమణ అందించారు.

## పెద చెరువు గట్లుపై కొబ్బరిమెక్కలు నాటడం

పరవాడ: మండల కేంద్రమైన పరవాడ పెదచెరువు మరియు పైడిమాంబ బంధచెరువు గట్లుపై ఎమ్ఎన్ఆర్‌జియస్‌లో భాగంగా వెయ్యి కొబ్బరిమెక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పరవాడ సర్పంచ్ చుక్క రామునాయుడు ఎంపిటిసి సభ్యులు పైల శ్రీనువాసురావు ,సిరపురపు అప్పల నాయుడు పాల్గోని వాళ్ళు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండారు రామారావు, యస్.యస్.నాయుడు తదితరులు పాల్గోన్నారు.

# పేదలకు ఇళ్లను ఇవ్వడమే టీడీపీ ధ్యేయం



నాతవరం: అర్హులైన పేదలకు ఇళ్లను ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి అన్నారు. గురువారం పికె గూడెం గ్రామంలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా ఇళ్లను ప్రారంభించారు. అనంతరం ఇళ్లను పూర్తి చేసిన గృహ లబ్ధిదారులకు సొంత నిధులతో బట్టలను అందజేశారు.

ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల ఇళ్లు మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వం ఇళ్లను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లాలం అబ్బారావు, గృహనిర్మాణశాఖాధికారులు, గ్రామనాయకులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న నారు పనులు

రావికమతం: మండల రైతాంగం విత్తనాల పోతలో నిమగ్నమయ్యారు. పలు గ్రామాల్లో రైతులు ఇప్పటికే ఆకుమడులు సిద్ధం చేసుకొని అవసరమైన విత్తనాలు సమకూర్చుకున్నారు. వర్షాలు కురుస్తుండటంతో ఆకుమడుల్లో నీటితో నిండి ఉంటున్నాయి. దీంతో రైతులు నీరు బయటకు పోయే వీలుగా కాలువలు తవ్వుకొన్నారు. భూమిలో పదును ఆరకపోవడంతో అదునులోనే విత్తనాలు చల్లుకునే పనిలో దిగారు. గొప్పుల పద్దతిలో వరి ఆకుపోత పనులు చేపడుతున్నారు.

## ధృవీకరణ కార్డు తప్పనిసరి

యలమంచిలి రూరల్: ప్రతీ రైతు తప్పనిసరిగా కౌలు రైతు దృవీకరణ కార్డు పొందాలని వ్యవసాయాధికారి స్వప్న సూచించారు. మండలంలోని రామారాయుడుపాలెం, తురంగలపాలెం తదితర గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయశాఖ ఇచ్చే సూచనలు, ఆధునిక వ్యవసాయ పద్దతుల వివరాలను రైతులు గ్రహిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రధానంగా మహిళా రైతులు మరింత చైతన్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేముడు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలలో డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి ట్రస్టు

### 36వ ఉచత వైద్య శిబిరం



విశాఖపట్నం: డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇప్పటి వరకు నిర్వహించిన వైద్య శిబరాలలో వందల సంఖ్యలో ప్రజలు వైద్యసేవలు పొందుతున్నారు.వైద్య శిబిరాలలో పాల్గోంటున్నవారికి ఉచితంగా మందుల పంపిణీతో పాటు ఉచితంగా కళ్ళజోళ్ళను అందిస్తూ బడుగుజీవులకు వెలుగులు నింపుతున్నారు.డాక్టర్ ఎం.వి.వి.ఎస్ మూర్తి సేవలకు జనం నీరాజనం పడుతున్నారు.

ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం స్థానిక పెదవాల్తేరులోని 17వ వార్డు పెదజాలారిపేట సామాజిక భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా అనూహ్య స్పందన లభించింది. పెదజాలారపేటలో జరిగిన వైద్య శిభిరానికి 1000మంది స్థానిక ప్రజలు హజరయ్యారు.గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 220 మందికి దంత పరీక్షలు, 200 మందికి కంటి వైద్య పరీక్షలు, 200 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు,130 మందికి మూత్రపిండాల పరీక్షలు, 250 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఇప్పటి వరకు 36 వైద్య శిభిరాలు నిర్వహించామని తద్వారా కంటి పరీక్షలు చేయించుకున్నవారిలో 1000 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని, దంత పరీక్షలు చేయించుకున్నవారిలో 500 మందికి వివిద చికిత్సలతో పాటు కట్టుడు పళ్ళను అందించామని, స్త్రీల వ్యాధులకు సహితం అవసరమైన చికిత్సలు జరుగుతున్నాయన్నారు.

కార్యక్రమంలో స్థానిక నాయుకులు పోతన రెడ్డి,జి.వరలక్ష్మీ, టి.రాజు, బి.పార్వాతి,మళ్ళ అప్పలరాజు ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, అత్తిలి శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



కంచరపాలెం: గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేష్ 37వ వార్డులో గురువారం రాంజీఎస్టేట్ గ్రామంలో ఉన్న నాల్గు లైనులు, కాలవలు, రోడ్లు, రక్షణ గోడలకు సుమారు 18 లక్షలు ప్రత్యేక నిధులు మంజూరుతో శాసనసభ సభ్యులు విష్ణు కుమార్ రాజు శంకుస్థాపన కార్యక్రమాన్ని గావించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వినతులు తీసుకొని ఇఇని వార్డులో మిగతా పనులు త్వరగా జరిగేటట్లు చూడాల్సిందిగా ఆదేశించారు.

## నేడు డయల్ యువర్ యూనివర్సిటీ

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏ.యూ.లో ప్రతీ నెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ యూనివర్సిటీ కార్యాక్రమం నేడు నిర్వహిస్తున్నట్లు డిప్యూటి రిజిస్ట్రార్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు విద్యార్థుల సందేహాలకు వర్సిటీ ఉన్నతాధికతారులు నేరుగా సమాధానాలు ఇస్తారు. విద్యార్థులు తమ సందేహాలు, సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చును.

## ప్రి పిహెచ్‌డి పరీక్షల నిర్వహణ

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏ.యూ. ఆర్ట్సకశాల పరిధిలో ప్రి పిహెచ్‌డి పరీక్షలను గురువారం నిర్వహించారు. పరీక్షలను పటిష్టంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. పరీక్ష కేంద్రాలను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామమోహన రావు గురువారం పరిశీలించారు. శుక్రవారం వీరికి వైవా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ముఖద్వారాలు నిర్మాణానికి శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలి డివిజన్‌లో నూకాలమ్మ గుడి వద్ద ఏడు లక్షలతో రెండు ముఖ ద్వారాలు నిర్మాణానికి భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయ్ బాబు, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు గాడు అప్పల నాయుడులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు, కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్ భీమిలి జోనల్ కమిషనర్ పి.దుర్గా ప్రసాద్, ఆలయ పూజారి చౌదరి సత్యరాజు, గాడు సన్యాసి నాయుడు, పి.యోగి, గిడుతూరి శ్రీనివాసరావు, జి.పోలిరాజు, కనకల అప్పల నాయుడు, అప్పికొండ అప్పల నాయుడు, వి.దుర్గారావు, అలయ కమిటి సభ్యులు వి.తాతాజీ, ఎం.గొల్లబాబు పాల్గొన్నారు.

# విమ్స్‌ను ప్రభుత్వమే నడపాలి

### ఉత్తరాంధ్ర ప్రజలకు ఉచిత వైద్యం అందించాలి .. మాజీ విసి ప్రొ॥కె.ఎస్.చలం



విశాఖపట్నం: విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పిపిపి పేర ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకుండా ప్రభుత్వమే నడపాలని ద్రవిడ యూనివర్శిటీ పూర్వ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ఎస్.చలం కోరారు. సిపిఎం పార్టీ నిర్వహించిన 48 గంటల నిరాహారదీక్ష గురువారంతో ముగిసింది. ఈ దీక్షలలో కూర్చున్న సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఆర్.కె.ఎస్.కుమార్‌కు ఆయన నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసారు. పార్టీ మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, ఆరిలోవ జోన్ కార్యదర్శి పి.శంకరరావు, జోన్ నాయకులు బి.సూర్యమణి, ఎస్.రంగమ్మ, ఐసినాయుడు, నజీర్, రాజ్‌కుమార్, కుమారి, చిట్టిరాణి, భారతిలకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం, ఐద్వా నగర కార్యదర్శి ఆర్.ఎన్.మాధవి, సిపిఎం కంచరపాలెం జోన్ కార్యదర్శి బి.పద్మలు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేసారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కమిటీ సభ్యురాలు పి.మణి అధ్యక్షత వహించారు.

ఈ దీక్షల ముగింపు సందర్భంగా ప్రొ.చలం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోనే ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంత ప్రజానీకానికి ఉచితంగా మెరుగైన వైద్య సేవలందించే కనీస బాధ్యత ప్రభుత్వానిదని పేర్కొన్నారు. విమ్స్ చుట్టప్రక్కల 25 కార్పొరేట్ హాస్పటల్స్ ఉన్నాయి. పర్మినెంట్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేసారు.

*ప్రజల ఆరోగ్యం బాధ్యత పభుత్వానిదే*
కె.లోకనాథం

విశాఖ నగరం, ఏజెన్సీ ప్రాంతాలలో ఇప్పటికే అనేక విష జ్వరాలు వచ్చి మరణిస్తున్నారు. మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చినా ప్రభుత్వం వైద్యసదుపాయాలు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేసారు. మొదటి నుండి సిపిఎం విమ్స్‌కు 100 కోట్లు నిధులు విడుదల చేయాలని, శాశ్వత డాక్టర్లను, నర్సులను నియమించాలని డిమాండ్ చేస్తున్నా పెడచెవిన పెడుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే విమ్స్‌కు మాత్రం నిధుల్వేవని చెప్పడం పచ్చి దుర్మార్గం. ప్రజల ఆరోగ్యాలను చూడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది.

వివిధ ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం

సిపిఎం నాయకులు, కార్యకర్తలు చేపట్టే 48 గంటల దీక్షా శిభిరానికి సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఐద్వా నగర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.మాధవి, స్టీల్‌ప్లాంట్ పర్మినెంట్ మరియు కాంట్రాక్ట వర్కర్స్ యూనియన్ నాయకులు కె.ఎం.శ్రీనివాస్, టి.వి.కె.రాజు, జివిఎంసి సిపిఎం మాజీ ఫ్లోర్ లీడర్ బొట్టా ఈశ్వరమ్మ, సిపిఎం గోపాలపట్నం జోన్ కార్యదర్శి డి.అప్పలనాయుడు, పెందుర్తి నాయకులు జి.అప్పలరాజు, డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు కె.పృద్వీరాజ్, యుఎస్ఎన్ రాజు, భగత్‌సింగ్ ఆటో స్టాండ్ నాయకులు రాజేష్ తదితరులు కాలనీల నాయకులు వచ్చి తమ సంఘీభావాన్ని తెలిపారు.

# ప్రసార భారతిలో బాలభాను విద్యార్థుల గానం






మురళీనగర్: బాలభాను విద్యార్థులు ప్రసార భారతి ఆకాశవాణి, విశాఖపట్నంనందు వారి గొంతు వినిపించారు. ఆలిండియా రేడియో వారు ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు ముందుగా గణపతి స్తుతి వినిపించారు.

తరువాత జాతీయ నాయకులైన జవహర్‌లాల్ నెహ్రూ గురించి, తరువాత మంచి వాక్యాలు, పర్యావరణ పరిరక్షణ చెట్ల పెంపకాలు ఉపయోగాలు, పొడుపు కథలు, నీతి పద్యాలు మొదలైనవి చదివి వినిపించారు.

ఈ కార్యక్రమంలో 8, 9 తరగతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రసారభారతి సందర్శనలో బాలభాను విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్‌విఎస్ సుభశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ మనోరమణి, పిఇటిసార్ సిహెచ్. రమణా రావు, సంగీత ఉపాధ్యాయురాలు ఉమ మరియు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్టీ పూర్వవైభవానికి కృషి

### పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పిలుపు



విశాఖపట్నం: కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి కృషి చేయండని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణం రాజు శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. గురువారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో నగర అధ్యక్షులు బెహరా భాస్కరరావు అధ్యక్షతన ఉత్తర నియోజకవర్గం కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ద్రోణంరాజు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో పార్టీ బలీయంగా ఉందని కార్యకర్తలు నిరుత్సాహ పడనవసరం లేదని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో సమష్టిగా ఉన్న కార్యకర్తలు, వార్డు అధ్యక్షులను అభినందిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న గౌరవం ఏ పార్టీలో కూడా దక్కదని, అది గమనించని నాయకులు పార్టీ నుంచి వెళ్లిపోతున్నారని అన్నారు. ఇప్పటికే వెళ్లిన నాయకులకు ఎంత గౌరవం దక్కుతుందో చూస్తున్నామని చెప్పారు. నిజమైన కార్యకర్తలు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నారని వారందరూ కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి కృషి చేయాలని కోరారు.

నగర అధ్యక్షులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జిను పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి నియమిస్తారని చెప్పారు.

రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ కార్యదర్శి కృష్టఫర్ ఈ నెల 13న నగరానికి రానున్నారని తదుపరి రాష్ట్ర ఇన్‌చార్జి ఉమెన్ చాంది ఈ నెల 19న నగరంలో పర్యటించనున్నారని ఈ రెండు కార్యక్రమాలను కూడా కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, ఎస్సీ సెల్ చైర్మన్ కొల్లాబత్తుల వెంగ'రావు, సీనియర్ నాయకులు మల్ల ఈశ్వరరావు, గొంటు మోహన్‌రావు, ఆనందకుమార్ రెడ్డి, గొంపా గోవింద్, తోట దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలసలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు గురువారం తగరపువలస డివిజన్ లో నూతన ఫించన్లు పంపిణీ చేశారు. అలాగే సి.సి. రోడ్డులు మరియు కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తగరపువలస డివిజన్ ప్రెసిడెంట్ కొప్పల రమేష్, సెక్రటరీ దేముల్లు, కొప్పల కృష్ణ, రవ్వ వెంకట్రావు, కెఎస్ఎమ్ సుధాకర్, భీమిలి జోనల్ కమిషనర్ దుర్గా ప్రసాద్, చిలకా నర్సింగరావు, తమ్మిన సూరిబాబు, భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా.నూకరాజు జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

